



ఘనంగా టీచర్స్ డే..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్
కాక్లియర్ ఇంప్లాంట్ టీచర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఆడియాల జిస్ట్ డాక్టర్ వీణ, విద్యార్థులు తదితరులు. ఈ సందర్భంగా వివిధ వేషాదారులు ధరించిన విద్యార్థులు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
1
శుక్రవారం | సెప్టెంబర్ 06, 2024 | www.navatelangana.com

విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే కీలకం

● అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్
విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే కీలకమని అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే కీలకమని కొనియాడారు. ఉపాధ్యాయుల వృత్తికి సర్వేపల్లి రాధాకృష్ణ చేసిన సేవలు వెలకట్టలేమన్నారు.

సర్కారు బడుల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

● మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలి
● ప్రభుత్వ స్కూళ్లలో నమోదు సంఖ్య పెంచి మంచి ఫలితాలు సాధించాలి
● 25 వేల పాఠశాలల్లో రూ.1100 కోట్లతో మౌలిక వసతుల కల్పన
● రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
● జిల్లాలో 99 మంది ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక
● ఘనంగా సన్మానం.. మెమొంటోల అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో
ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించి వాటిని బలోపేతం చేయడమే సర్కారు లక్ష్యమని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కింగ్‌కోఠిలోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ గురుపూజోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డీఈవో ఆర్.రోహిణితో కలిసి భారత మాజీ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి.. జ్యోతి ప్రజల్వన చేశారు. అంతకుముందు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కాలడేరా, జీహెచ్ఎస్ మలక్‌పేట్ పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. జిల్లాలో తమదైన ప్రత్యేక బోధనా పద్ధతులను వినియోగించి విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందించిన 99 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించింది. వారికి జ్ఞాపిక, శాలువాతో పాటు ధ్రువీకరణ పత్రాలను అందజేసింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమాజానికి మార్గదర్శకత్వంగా దిక్సూచిగా సన్మానం చేసుకుంటున్నమంటే వారు ఈ సమాజానికి బాధ్యతగా మరింత మెరుగైన విధంగా రిజనరేట్ కావాలన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని మాతృదేవోభవ, పితృదేవోభవ ఆచార్య దేవోభవగా గురువులు గౌరవింపబడతారన్నారు. ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంటుంటే ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో కలిసి పనిచేస్తే సమాజం ముందుకు పోతుందన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత ముందుకు ఎలా వెళ్తున్నమో విద్యా శాఖలోనూ అన్ని పరీక్షల్లో ముందు ఉండాలన్నారు. జిల్లాలో 80 వేల మంది విద్యార్థులు, ఆరు వేల మంది ఉపాధ్యాయులు, 629కు పైగా పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. విద్యా వ్యవస్థ మరింత పటిష్టం చేయాలనేదే తమ ప్రభుత్వం ఆలోచన అన్నారు. భవిష్యత్ భారతదేశ ఆశాకిరణాలను తీర్చిదిద్దే మిమ్మల్ని మీ సంఘాల నాయకుల తో సమన్వయం చేసుకొని 19 వేల ప్రమోషన్లు ,30 వేలకు పైగా బదిలీలు ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. 25 వేల పాఠశాలల్లో రూ.1100 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా వాటిల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి మంచి ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థికి, ఉపాధ్యాయుడి బంధం పెరగాలన్నారు. హుస్నాబాద్‌లో మాదిరిగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులను పిలిచి పాఠశాలల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఒక ఎజెండా తయారు చేయాలన్నారు. విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లి స్తుందని, తాగు నీటి వసతులతో పాటు శానిటేషన్ సిబ్బం దికి రెమ్యూనరేషన్ ఇస్తుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని పరీక్షల్లో హైదరాబాద్ ముందుండేలా కలెక్టర్‌తో కలిసి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. తనతో పాటు ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, రామకృష్ణ, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి లాంటి వారు ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనన్నారు. తెలంగాణ భవిష్యత్ ను నిర్దేశించే విధంగా విద్యార్థులను తయారు చేయాలని ఉపాధ్యాయులను మంత్రి కోరారు. అవార్డు తీసుకుంటున్న ఉపాధ్యాయులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్య వెల కట్టలేనిదని, చదువును మించిన ఆస్తి లేదని విద్య అర్జించడంలో తల్లిదండ్రులు, గురువుల పాత్ర ఎంతో ఉందని, వారి కృషివల్లే తాను ఈ స్థాయికి చేరుకోగలిగానన్నారు. ప్రతి విద్యార్థి తాను సైంటిస్ట్, డాక్టర్, ఇంజనీర్, అడ్వకేట్ అవుతానని ప్రతిన బూనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా 384 పాఠశాలల్లో మౌలిక వసతులు, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ, శానిటేషన్, రిపేర్లు చేపట్టగా ఇప్పటివరకు 320 పాఠశాలల్లో పనులు పూర్తయి పెయింటింగ్ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సురేఖ, ఆర్డీవో మహిపాల్, తహసీల్దార్ ప్రేమ్ కుమార్, డిప్యూటీ ఈవోలు చిరంజీవి, వెంకటేశ్వర్లు, శ్యామూల్ రాజ్, విజయలక్ష్మి, బాలు నాయక్, నెహ్రూ బాబు, రాధాకృష్ణ, కె.యాదయ్య, శ్రీధర్, పామియా నాయక్, అధిత్య వర్ధన్, డిప్యూటీ ఐవోఎస్‌లు, కమిటీ సభ్యురాలు రాణి, ఇతర సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు ట్రై సైకిళ్ల పంపిణీ



నవతెలంగాణ-ముషీరాబాద్
ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ ఎస్ఆర్‌టీ జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ట్రై సైకిల్ పంపిణీ చేశారు. అనంతరం వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్, కవాడిగూడ కార్పొరేటర్ రచన శ్రీ , బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహా, జీహెచ్ఎంసీ డీఎంసీ ఖాదర్, ఏఎంహెచ్ఓ ప్రవీణ, ముషీరా బాద్ నియోజకవర్గ డివిజన్ ప్రెసిడెంట్లు రాకేష్ కుమార్, శ్రీధర్ రెడ్డి, వల్లాల శ్యామ్ యాదవ్ , మీడియా ఇన్‌చార్జి మచ్చకుర్తి ప్రభాకర్, కార్యదర్శిలు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులను పూజిద్దాం..

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట
వినాయక చవితి పండుగను పురస్కరించుకొని బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను పూజించాలని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ డాక్టర్ హేమలత, కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి, నాయకులు మోర శ్రీరాములు ముదిరాజు, డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, మిరియాల రవీందర్, రమేష్ నాయక్, మిరియాల శ్రీనివాస్, బాలరాజ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

నాలా పరీవాహక ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-అంబర్‌పేట
నాలా పరీవాహక ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారులు ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాలాలలో చెత్తాచెదారం లేకుండా వర్షం నీరు వెళ్లిపోయే విధంగా అధికారులు దృష్టి సారించాలని అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం మూసీ, నాలా ప్రాంతాలలో పర్యటించి స్థానిక బస్తీవాసులతో అధికారులతో చర్చించి నాలాలలో చెత్తాచెదారం వేయకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధికారులు నాలా ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జీహెచ్ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయ భాస్కర్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం



నవతెలంగాణ-ధూల్‌పేట్
డాక్టర్. ఎస్. విజయ భాస్కర్ స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) కు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ట్రాన్స్‌పోర్టు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి రోహిణి గురువారం ప్రధానం చేశారు. భారతరత్న డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా స్థాయిలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్. ఎస్. విజయ భాస్కర్ విద్యా రంగంలో సాహిత్య, సాంస్కృతిక , సామాజిక, పత్రిక రంగాలలో చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా ఈ అవార్డును ఇచ్చినట్లు ఆమె తెలిపారు. డాక్టర్.ఎస్. విజయ భాస్కర్ కవిగా, రచయితగా, పరిశోధకుడిగా ప్రతిరోజు వివిధ పత్రికల్లో కవితలు, వ్యాసాలు ప్రచురితమవుతాయని ఆమె చెప్పారు. ఈ అవార్డు కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ ఏ.వి.ఎస్.రెడ్డి., హైదరాబాద్, సికింద్రాబాద్ లోని డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్ అధికారులు, హెడ్ మాస్టర్‌లు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. శాలిబండ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి నారాయణ విజయ భాస్కర్ కు శాలువతో సన్మానించి వచ్చే సంవత్సరం రాష్ట్ర స్థాయి లో తర్వాత జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు విజయ భాస్కర్ అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనురుద్, మధుసూదనరావు, అంజలి, మంజుల, ప్రమీల, నవనీత, జూనియర్ అసిస్టెంట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు.



ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ అడిక్‌మెట్ డివిజన్ మేడి బాయ్ బస్తీలోని అంగన్వాడి కార్యాలయంలో ఉపాధ్యాయులను సన్మానించారు.
నవతెలంగాణ-ముషీరాబాద్



మార్వాడి కమ్యూనిటీ సంఘం ఏర్పాటు చేసిన దత్త భగవాన్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్, బాబ్జి తదితర నాయకులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-అంబర్‌పేట

ఉన్నత గురుశిష్య సంబంధాలతో విద్యావ్యవస్థ పటిష్టత

● సిటీ కళాశాలలో విద్యార్థి సదస్సు విద్యార్థులు



నవతెలంగాణ-ధూల్‌పేట్
ఉన్నత గురుశిష్య సంబంధాలతో విద్యావ్యవస్థ పటిష్టత నెలకొంటుందని సిటీ కళాశాల విద్యార్థులు అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాలలో విద్యార్థులు అత్యంత విలక్షణమైన విశిష్టమైన కార్యక్రమాన్ని నిర్వహించి గురువుల మన్ననలు అందుకున్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సిటీ కళాశాల విద్యార్థులే వక్తలుగా అధ్యాపకులు శ్రోతలుగా సదస్సు నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం, సావిత్రీ బాయి సంఘసంస్కరణ కృషి, ప్రాచీన కాలంలో గురువు పాత్ర, సమాజంలో గురుశిష్య సంబంధాలు, డిజిటల్ ఎడ్యుకేషన్ తదితర అంశాలపై విద్యార్థులు విశ్లేషణాత్మకంగా మాట్లాడారు. ప్రపంచీకరణ సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న నేటి సందర్భంలో గురువు శిష్యుల నడుమ పరస్పర మర్యాదలు, అనుబంధం ఉండాలని, గూగుల్ కన్నా గురువే గొప్ప అన్నారు. డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రపంచంలోనే ఉపాధ్యాయ వృత్తికి అత్యంత గౌరవం తీసుకువచ్చారని, భారతదేశంలో మహిళా విద్యకు బంగారు బాటలు వేసిన మానవతా మూర్తి సావిత్రి బాయి పూలే అన్నారు. ఈ సదస్సులో విద్యార్థులు కె.హర్షిత, జి.నాగరాజు, సమ్రీన్ బేగం, స్వాతి, అబ్దుల్, ఖయ్యూం, చిక్కేంద్ర రవి, ప్రకాష్, లావణ్య, కృష్ణవేణి తమకు గొప్ప అవకాశం దొరికిందని, ఇలాంటి కార్యక్రమాల వల్ల నిర్వహణ సామర్థ్యాలను పెంచుకోగలమని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు. డాక్టర్.కోయి కోటేశ్వర రావు, డాక్టర్.కాకునూరు సూర్యనారాయణ మూర్తి, డాక్టర్.జె.నీరజ, డాక్టర్.ఝాన్సీ, డాక్టర్. సుజాత అజ్మీర తదితర అధ్యాపకులు కార్యక్రమ నిర్వహణను సమీక్షించారు.

మట్టి గణపతులను ప్రతిష్ఠించండి.. పర్యావరణాన్ని కాపాడండి




● సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి

నవతెలంగాణ-ముషీరాబాద్
వినాయక చవితి పండుగ సందర్భంగా అందరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని, పర్యావరణాన్ని కాపాడాలని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి పిలుపునిచ్చారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్కులో వాకర్స్ క్లబ్, హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాశం యాదగిరి మాట్లాడుతూ హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలు, నాలాలు, బావుల గురించి వివరిస్తూ, ఇప్పుడు అవి లేని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. పర్యావరణ నిపుణుల లెక్కల ప్రకారం నిమజ్జన సమయంలో ఒక్క రోజులోనే హుస్సేన్ సాగర్‌లో 7000 టన్నులకు పైగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కొన్ని టన్నుల ప్లాస్టిక్, పాదరసం, సీసం, నిహాల్, టర్పెంటైన్, రెడ్ ఆక్సైడ్, సిలికాన్, వార్నిష్, క్రోమియం, నాఫ్తలిన్ వంటి విష రసాయనాలు ఉంటున్నాయన్నారు. విగ్రహాల నిమజ్జనం ఫలితంగా కాలుష్యం మరింత పెరిగి, పరిసర కాలనీల ప్రజల ఆరోగ్యాలపై తీవ్రప్రభావం చూపిస్తున్నాయన్నారు. భవిష్యత్తులో మరింత పర్యావరణ పరిరక్షణ కోసం, పెద్ద ఎత్తున ఉద్యమం చేద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ.. గత 9 సంవత్సరాలుగా హెచ్ఎండిఏ సహకారంతో మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం కూడా హెచ్ఎండిఏ సహకారంతో సుమారు 40 కాలనీలు, బస్తీలలో మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుంద రయ్య పార్కు వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, వాకర్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ మురళీకృష్ణ, మాజీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, కిషన్ రావు, శైలజ, దామోదర్ రెడ్డి . వాకర్స్ క్లబ్ నాయకులు రవి, రాజశేఖర్, స్కైలాబ్, శాస్త్రి, సుజాత, పద్మ కల్పన, శ్రీనివాస్ హైదరాబాద్ జిందాబాద్ నాయకులు శ్రీనివాసరావు, నాగేశ్వర్ రావు, సంగీత, నగేష్, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'రాజం మహిపాల్ గౌడ్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి'

● వెలిమెల గ్రామ రైతుల డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్
సంగారెడ్డి జిల్లా, రామచంద్రాపురం మండలం, వెలిమెల గ్రామంలోని రాయిని కుంట చెరువును దౌర్జన్యం గా కబ్జా చేసి, గ్రామ రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఆ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు రాజం మహిపాల్ గౌడ్‌పై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు కానాపురం శేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఎల్లారెడ్డిలు రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి, డీజీపీలకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ భూముల ధరలకు రెక్కలు రావడంతో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని, అక్రమణదారులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. వెలిమెల గ్రామంలో సర్వే నెంబర్లు 421,15లో గల రాయిని చెరువుకు సంబంధించిన సుమారు 50 ఎకరాల భూమిని రాజం మహిపాల్ గౌడ్ కబ్జా చేసి, చెరువు తూమును తొలగించి, రైతులకు దారి లేకుండా చేశారని ఆరోపించారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, తహశీల్దార్ తదితర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. వెంటనే రైతులకు దారి కల్పించి, కబ్జాకు గురైన చెరువు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు.ఈ విషయంలో వెంటనే రాజం మహిపాల్ గౌడ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దేశ ప్రగతి రథసారథి అధ్యాపకుడు..



నవతెలంగాణ-ధూల్‌పేట్
విద్యా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంత విస్తరించినా గురువుకు ప్రత్యామ్నాయం లేదని ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్ అన్నారు. కళాశాల ఐక్యూఏసీ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. గురువు పాత్ర లేకుండా ఈ-లెర్నింగ్ కు అర్థమే లేదని దేశ ప్రగతి రథ సారథి అధ్యాపకుడే అని అన్నారు. వివిధ సబ్జెక్టులలో గత మూడు దశాబ్దాలుగా విశిష్ఠ సేవలందిస్తున్న అధ్యాపకులు డాక్టర్.ఐజాజ్ సుల్తానా, డి.లతా రాణి డాక్టర్.అనంత లక్ష్మి, డాక్టర్.రమాదేవి, టి.వేదవతి, ప్రసాద్ బాబులను ఆయన సన్మానించారు.

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను సాధిద్దాం

మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్





నవతెలంగాణ-అంబర్‌పేట
బహుజనుల వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ ఆశయాల కోసం పాటు పడుదామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం అంబర్‌పేట గౌడ సంఘంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మూడువందల ఏండ్ల క్రితమే బలహీనవర్గాలకు రాజ్యాధికారం కావాలని పోరాడి న గొప్పనేత సర్వాయి పాపన్న అని గౌడుల ఐక్యతతో రాష్ట్రంలో రాజకీయాలలో ప్రధాన పాత్ర పోషించాలని బడుగు, బలహీనవర్గాలకు సంపూర్ణ అధికారం రాజ్యాధికారం కోసం ఆయన ఆశయాలకు అనుగుణంగా నిరంతర కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబర్‌పేట నియోజక వర్గంలో గౌడ సంఘం హాస్టల్ నిర్మాణానికి రూ. 10 లక్షలు డాక్టర్ రోహిన్ రెడ్డి అందజేస్తారని సంఘాల అభివృద్ధికి ఐక్యంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, హ్యాండ్లూమ్స్ కార్పొరేషన్ చైర్మెన్ సత్యనారాయణ గౌడ్, కార్పొరేటర్లు పద్మా వెంకట్ రెడ్డి, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్ , టీపీసీసీ కార్యదర్శి శంబుల శ్రీకాంత్ గౌడ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్, అంబర్‌పేట గౌడ సంఘం చైర్మెన్ మాజీ కార్పొరేటర్ జ్ఞానేశ్వర్ గౌడ్, అధ్యక్షులు బింది రాజు గౌడ్, రంగ ప్రదీప్ గౌడ్, ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ రంగనాథ్ గౌడ్ పృథ్వి గౌడ్ నగేష్ గౌడ్. తదితర నాయకులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

● సోషలిస్ట్ ఆఫ్ ఇండియా యునైటెడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రమోని పురుషోత్తం



నవతెలంగాణ-ముషీరాబాద్
స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రమోని పురుషోత్తం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర సెంటర్ ఆఫీసు చిక్కడపల్లి ఆఫీసు భద్రమోని బాబయ్య భవన్‌లో సుజాత అధ్యక్షత రాష్ట్ర కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పురుషోత్తం హాజరై మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం ప్రకారం 93 కులాలు ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న ప్రచార వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా గణేష్ ఉత్సవాలకు పెట్టే ఖర్చు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తే ఎంతో మేలు అన్నారు. అక్టోబర్ 17, 18 తేదీల్లో సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ ప్రథమ ఆవిర్భావ దినోత్సవాన్ని 500 మందితో పార్టీ రాష్ట్ర సెంటర్ చిక్కడపల్లి నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్ బస్సు భవన్ ఆర్టీసీ కళ్యాణ మండపం సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు ర్యాలీగా వెళ్లి ఈ సభ నిర్వహించడం జరుగుతుందని పార్టీ సభ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకుల సహకరించాలని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐడబ్ల్యూటీయు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. ఝాన్సీ, బి.భాను ప్రసాద్, సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంధం లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర కమిటీ సెంటర్ ఆఫీస్ ఆఫీస్ బేరర్ పి.జ్యోతి ,సురేష్, పాల్గొన్నారు.

పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగిలించిన ముఠా అరెస్ట్

● నిందితుల వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, రూ.85 వేల నగదు స్వాధీనం



నవతెలంగాణ-ముషీరాబాద్
జల్సాలకు అలవాటు పడి పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగిలించి ముక్కలు ముక్కలుగా చేసి అమ్ముతున్న ఇద్దరు దొంగలు, స్క్రాప్ వ్యాపారులను ముషీరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ముషీ రాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు వివరాలను వెల్లడించారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని బోలక్ పూర్ డివిజన్‌కు చెందిన ఎండి కాజా హుస్సేన్ (31), మహమ్మద్ యూసుఫ్ పాషా (42), మహమ్మద్ సద్దాం హుస్సేన్ (31), మహమ్మద్ రహమత్ హుస్సేన్ (39) ఎండి గుల్మ దస్తగిరి (30) అనే ఐదుగురు నిందితులు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రద్దీగా ఉన్న ప్రాంతాలలో ఇంటి ముందు పార్కు చేసిన ద్విచక్ర వాహనాలను తమ వద్ద ఉన్న తాళం చేతుల సహాయంతో చాకచక్యంగా వాహనాలను దొంగలిస్తూ బోలక్ పూర్ లో స్క్రాప్ వ్యాపారం నిర్వహిస్తున్న మహమ్మద్ సద్దాం హుస్సేన్, మహమ్మద్ రహమత్ హుస్సేన్ అనే స్క్రాప్ వ్యాపారి వద్ద తాము దొంగలించిన వాహనాలను అమ్ముతూ వచ్చిన సొమ్ముతో విచ్చలవిడిగా సంచరిస్తూ జల్సాలకు పాల్పడుతున్నారు. ఇట్టి నిందితులను ముషీరాబాద్ పోలీసులు నిఘా నేత్రాల సహాయంతో అతి చాకచక్యంగా అరెస్టు చేసి వాహనాలను దొంగలించిన ఇద్దరు నిందితులను వాహనాలను కొనుగోలు చేసిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, స్క్రాప్ వస్తువులను, రూ.85వేలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై గతంలో ఇతర పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయినట్టు తెలిపారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో అసాంఘిక కార్యకలాపాలకు నేరాలకు పాల్పడుతున్న నిందితులను ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని తమ చుట్టు పరిసరాల్లో ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు చలపతి రెడ్డి, ప్రేమ్, ఇతర పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
2
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | సెప్టెంబర్ 06, 2024 | www.navatelangana.com



ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కాలడేరా పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వెంకటరెడ్డి సార్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ పాఠశాలను పూర్తి అభివృద్ధి స్థాయికి తీసుకోవచ్చారని వారి సేవలను గుర్తు చేశారు. పాఠశాలకు తను చేసిన ఈ సహాయ సహకారాన్ని ఎన్నడూ మరువలేనిదని, పాఠశాలకు తాను చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు అంజనేశ్వర్ రావు, బాల్ భవన్ సూపరిటెండెంట్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు నిర్మల, సుజాత, అమరావతి, సమత, పిల్లలు పాల్గొన్నారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో



ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా భారతీయ విద్యాభవన్ పాఠశాలలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీత కార్యక్రమంలో జీపీఎస్ కాలడేరా పాఠశాల విద్యార్థులు స్వాగతం, బంజారా(లంబాడి) అనే పాటలకు సాంస్కృతిక కళను ప్రదర్శించారు. దీనిని ఉన్నత విద్యాధికారులు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఈవోలు రాధాకృష్ణ, విజయలక్ష్మి, డిప్యూటీ ఐవోఎస్ వరప్రసాద్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేశ్వరరావు, బాల్ భవన్ సూపరిటెండెంట్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు నిర్మల, సుజాత, అమరావతి, సమత పాల్గొన్నారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో

సర్వేపల్లి ఆశయాలను ఆదర్శంగా తీసుకోండి

- ఎమ్మెల్యే శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

సర్వేపల్లి రాధాకష్ణ ఆశయాలను ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. గురువారం ట్రైబల్ బోయన్‌పల్లిలోన గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు, ఉత్తమ విద్యార్థులకు సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక టీచర్ నుండి దేశ రాష్ట్రపతి వరకు వెళ్లారంటే ఎంతో కృషి పట్టుదలతో పనిచేశారో గుర్తుచేసుకోవాలి అన్నారు. ఒక టీచర్ గా చదువు చెబుతూ సమాజాన్ని మంచి దారి వైపు నడిపించారన్నారు, అలాగే ఆయనకు అత్యునత పురస్కారాలు వద్దని తన పుట్టినరోజుని ఉపాధ్యాయుల దినోత్సవంగా పెట్టాలని ఒక రాష్ట్రపతిగా ఉంటూ కూడా ఒక ఉపాధ్యాయుడిగా మాత్రమే ఆలోచించిన గొప్ప వారని చెప్పారు. కాగా కార్యక్రమంలో విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కోటాజి, అడిషనల్ డైరెక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, చందన, బానోతులాల్, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

62 వేల మంది నుంచి రూ. 510 కోట్లు వసూలు

- మల్టీలెవల్ తరహాలో మోసం
- దర్యాప్తు వేగవంతం
- బాధితులు ఇంకా పెరిగే అవకాశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో మరో మల్టీలెవల్ మోసం బయటపడింది కొద్ది రోజుల క్రితం మాదాపూర్‌లో జరిగిన భారీ స్కామ్ సంచలనం రేపిన విషయం తెలిసిందే. తాజాగా హైదరాబాద్‌లో 62వేల మంది నుంచి రూ. 510 కోట్లు వసూలు చేసిన సంఘటన వెలుగు చూసింది. బాధితులు మాదాపూర్‌తోపాటు సీసీఎల్‌లో ఫిర్యాదు చేశారు. మాదాపూర్‌లో సమృద్ధి వశ్యం మూడో అంతస్తులో డీకేజెడ్ టెక్నాలజీస్ సంస్థను మహ్మద్ ఇక్బాల్, రాహిల్ నిర్వహిస్తుండగా ఇందులో బిలాల్, రమేష్, భాగ్యశ్రీలు వివిధ విభాగాల ప్రతినిధులుగా వ్యవహరించారు. తమ సంస్థకు డికోజో సొల్యూషన్స్ ప్రయివేటు లిమిటెడ్ అనే సంస్థకు అనుబంధమని ప్రచారం చేసుకున్నారు. ఆహార ధాన్యాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, గృహోపకరణాలు తదితర వస్తువులు విక్రయిస్తున్నట్టు ప్రత్యేక వెబ్‌సైట్, యాప్‌ను రూపొందించారు. తమ వద్ద డిపాజిట్ చేస్తే వ్యాపారంలో పెట్టుబడి పెడుతామని, రెట్టింపు వస్తుందని నమ్మించారు. దాంతోపాటు ప్రతి నెలా 8 నుంచి 10 శాతం వడ్డీ ఇస్తామని నమ్మించారు. అంతేకాకుండా తమ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వస్తువులు కొనుగోలు చేసే వారికి సైతం 10 నుంచి 15 శాతం రాయితీ లభిస్తుందంటూ చెప్పడంతో భారీ సంఖ్యలో ఇందులో పెట్టుబడులు పెట్టారు. సుమారు 62 వేల మంది నుంచి రూ. 510 కోట్ల వరకు వసూళ్లు చేసిన నిందితులు పత్తాలేకుండా పోయారు. ఆందోళనకు గురైన బాధితులు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు విచారణను వేగవంతం చేశారు. నిందితుల కోసం గాలిస్తున్నారు. బాధితులు మరింత పెరిగే అవకాశముందని తెలుస్తోంది.

తిరుమలగిరిలో హైడ్రా కమిషనర్ పర్యటన



నవతెలంగాణ-కంటోన్మెంట్

చెరువుల పరిశీలనలో భాగంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పాత బోయిన్‌పల్లిలోని బోయిన్ చెరువును గురువారం పరిశీలించారు చెరువుకు ఆనుకుని ఉన్న కట్టడాలను కూడా ఆరా తీశారు. అంతేకాకుండా తిరుమలగిరిలో ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌ను కూడా ఆయన పరిశీలించారు ఫంక్షన్ హాల్ యజమానిని కలిసి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు అయితే ఇప్పటికే ఆ ఫంక్షన్ హాల్ బోయిన్ చెరువుకు అనుకుని ఉందని ఫిర్యాదు రావడంతో నివత్తి చేసుకునేందుకుగాను ఆయన సందర్శించారు అంతేకాకుండా సమీపంలో ఉన్న మురికి కాలువలను కూడా కమిషనర్ పరిశీలించారు. కాగా బోయిన్ చెరువులో ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన కట్టడాలను పరిశీలించారు. అలాగే హీరాని వారు నిర్మించుకున్న ఓ కమ్యూనిటీ హాల్‌ను కూడా సందర్శించి ఆ కట్టడం కూడా చెరువులో కబ్జా చేసి నిర్మాణం చేపట్టినట్టు గుర్తించారు. అలాగే సమీపంలో నిర్మితమైన మానస సరోవర్ అపార్ట్మెంట్లను గురించి కూడా ఆరా తీశారు. అది కూడా బోయిన్ చెరువు ఎఫ్‌టీఎల్ స్థలంలో కొంత నిర్మించినట్టు అధికారులు గుర్తించారు. హైడ్రా కమిషనర్‌తో పాటు బాలనగర్ ఎమ్మార్వో, తిరుమలగిరి ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.



భర్తతో గొడవ.. ముగ్గురు పిల్లలతో మహిళ అదృశ్యం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

భర్తతో గొడవపడి ముగ్గురు ఆడపిల్లలను తీసుకొని భార్య ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఎక్స్ ఆర్మీ ఉద్యోగి ఎస్. ఎన్. మూర్తి, సనత్‌నగర్ ఈఎస్ఐ హాస్పిటల్ లో సెక్యూరిటీ గార్డ్ గా పని చేస్తూ, తన భార్య కే జ్యోతి , ముగ్గురు ఆడపిల్లలు 11 ఏండ్ల మౌనిక, 10 ఏండ్ల నందిని, ఆరేండ్ల యాశేశ్వినితో కలిసి కార్మిక నగర్ లో నివసిస్తున్నాడు. ఈ నెల నాలుగో తారీఖున అతను ఉదయం ఐదున్నర గంటలకు సెక్యూరిటీ గార్డు డ్యూటీకి వెళ్లాడు. తిరిగి మూడున్నరకు ఇంటికి చేరుకున్నాడు. ఆ సమయంలో ఇంటికి తాళం వేసి ఉండగా చుట్టుపక్కల వారిని విచారించాడు. ఎలాంటి ఆచూకీ దొరకలేదు. మూడో తారీఖున రాత్రి భార్యతో చిన్నపాటి గొడవ జరిగిందని దాని వలన మనస్తాపం చెంది తన భార్య పిల్లలను తీసుకుని ఎక్కడికో వెళ్లిపోయి ఉంటుందని అనుమానిస్తూ మూర్తి మధుర నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తల్లి జ్యోతి ముగ్గురు ఆడపిల్లలు తెలుగు ,హిందీ, ఇంగ్లీష్ మాట్లాడతారని, ఎవరికైనా ఆచూకీ తెలిసిన యెడల ఎక్కడైనా వారిని గుర్తించిన యెడల వెంటనే మధురానగర్ ఇన్‌స్పెక్టర్ ఫోన్ నెంబర్ 8712661591కు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సబ్ ఇన్‌స్పెక్టర్ 8712661593కు లేదా మధుర నగర్ పోలీస్ స్టేషన్ నంబర్ 8712665188 కు కాల్ చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను ప్రతిష్ఠించాలి

- ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



నవతెలంగాణ-ఓయూ

పర్యావరణ పరిరక్షణకు ప్రాముఖ్యతను కల్పించాల్సి ఉందని, ప్రకతిని పరిరక్షిస్తేనే మానవాళి మనుగడ సాధ్యమని గుర్తించాలని ఎమ్మెల్యే మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో చేపట్టిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గురువారం సీతాఫలమండీలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మట్టి వినాయకులను బల్దియా అధికార యంత్రాంగం తయారు చేయించి ఉచితంగా అందించడం సంతోషకరమన్నారు. సికింద్రాబాద్ పరిధిలోని అన్ని మున్సిపల్ డివిజన్‌ల వార్డు కార్యాలయాల్లో మట్టి వినాయక ప్రతిమలను అందుబాటులో ఉంచి అందిందాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా వినాయక చవితి వేడుకలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. కార్పొరేటర్ సామల హేమ, అధికారులు, యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్, సమన్వయకర్త రాజా సుందర్, నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీడ్ గణేష్ ఆవిష్కరణ

తెనాలి డబల్ హార్స్ మినుప గుండ్లు సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన సీడ్ గణేష్ పర్యావరణ అనుకూల వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ గురువారం ప్రారంభించారు. కార్పొరేటర్ సామల హేమ, బీ.ఆర్. ఎస్. సీనియర్ నేత గుండవేని రాజేష్ గౌడ్, సంస్థ తెలంగాణా రాష్ట్ర మార్కెటింగ్ అధికారి జి.ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

మహా గణపతికి 75 అడుగుల కండువా

- పట్టు వస్త్రాలు, జంధ్యం, గరిక మాలను సమర్పించనున్న పద్మశాలి సంఘం..



నవతెలంగాణ - బంజారా హిల్స్...

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఖైరతాబాద్ మహాగణపతికి ఖైరతాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను సమర్పించనున్నట్టు సంఘం అధ్యక్షులు కడారి శ్రీధర్ తెలిపారు. గురువారం ఖైరతాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాగణపతికి సమర్పించనున్న పట్టు వస్త్రాలు, 75 అడుగుల కండువా, జంధ్యం, గరిక మాలను సంఘం ప్రధాన కార్యదర్శి ఏలే స్వామి, గౌరవ అధ్యక్షులు గుర్రం కొండయ్య లతో కలిసి ప్రదర్శించారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది నైపుణ్యవంతులైన చేనేత కళాకారులు పట్టు వస్త్రాలతో పాటు ఏకదంతునికి కండువా, జంజం, గరిక మాలను రూపొందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన ఉదయం రాజ్ దూత్ చౌరస్తా నుంచి సాంప్రదాయ కళాలనుత్యాలైన ఒగ్గు డోలు గుస్సాడీ నత్యం కోలాటాల నడుమ గుర్రపు బగ్గిలో ఊరేగింపుగా గణపతి చెంతకు తీసుకువస్తామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి, విశ్రాంత ఐఏఎస్ అధికారులు చిరంజీవులు, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కే. సురేంద్రమోహన్, ఐఏఎస్ అధికారి వెంకటేష్, హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వ ప్రసాద్, హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ రావిరాల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. విశిష్ట అతిథులుగా కొండా లక్ష్మణ్ ఉద్యానవన విశ్వవిద్యాలయ వీసీ నీరజా ప్రభాకర్, భాషా సాంఘిక శాఖ డైరెక్టర్ మామిడి హరికష్ణ, నిఖిల్ చక్రవర్తి, సంతోష్, శ్రీధర్ శంకరయ్య, లక్ష్మీనారాయణ, రాజేశం, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ ఐ అండ్ పీ ఆర్ మాజీ డైరెక్టర్ రాజమౌళి పాల్గొంటారని చెప్పారు.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

బీసీ నేత జాజుల లింగం గౌడ్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథిని ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి, ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల్లోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కావున కులగణన నిర్వహించి 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలని అన్నారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్నా కులగణన గురించి మాట్లాడడం లేదని చెప్పారు. పేరుకే అసెంబ్లీలో కులగణన చేస్తామని ప్రకటించి జీ వో 26 తీసుకువచ్చి 150 కోట్ల రూపాయల బడ్జెట్ కేటయించారని.. కానీ కులగణన దిశగా అడుగులు పడడం లేదన్నారు.



సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ కొల్లాపూర్ లక్ష్మణ్ ఇటీవల అనారోగ్య సమస్యతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర యువ నాయకులు మర్రి పురురవ రెడ్డి గురువారం బేగంపేట్ డివిజన్‌లోని పాటిగడ్డలో ఉన్న వారి ఇంటికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ కొంత ఆర్థిక సహాయం అందజేశారు. నవతెలంగాణ-బేగంపేట్

ట్యాంక్ బండ్ మీద చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- జనగామ జిల్లాకు ఐలమ్మ పేరు ప్రకటించాలి
- తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం డిమాండ్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆదేవిధంగా జనగామ జిల్లాకు ఐలమ్మ పేరు ప్రకటించాలని రజక వృత్తిదారుల సంఘం అమీర్‌పేట్ డివిజన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బి కే గూడ పార్కులో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న హైదరా బాద్ జిల్లా నాయకులు కే యాదగిరి, రాపర్తి అశోక్ మాటా్ ్లడుతూ రజకులకు రక్షణ చట్టం చేయాలని కోరారు. ఈనెల పది నుంచి 26 వరకు ఐలమ్మ వర్ధంతి, జయంతి ఉత్సవాలు జరుపుకోవాలని తెలంగాణ రజక సంఘం తెలిపిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రజకులను ఓట్ల కోసం ఎలక్షన్లకు తిప్పుకోవడానికి తప్పితే తమ సమస్యల పరిష్కారం కోసం పనిచేయడం లేదని, కావున రజకుల హక్కుల కోసం రజక వత్తిదారులందరు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం అమీర్‌పేట్ డివిజన్ అధ్యక్షులు సింహాచలం, కార్యదర్శి శ్రీనివాస్, వెంకన్న ,రాంబాబు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలి

- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. యూసుఫ్ గూడా డివిజన్‌లోని లేబర్ అడ్డా వద్ద మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇండ్లల్లో చిన్న మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పూజించాలని, ఇంట్లోనే నిమజ్జనం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక మంలో యూసఫ్ గూడా డివిజన్ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, జీహెచ్ఎంసీ ఏఎంసీ కమల్, డివిజన్ అధ్యక్షుడు సంతోష ముదిరాజ్,డివిజన్ ప్రధాన కార్యదర్శి అయిలపాక నర్సింగ్ దాస్, డివిజన్ నాయకులు కైసర్ జాన్, గీతా గౌడ్, అమ్మాజీ, నిర్మల, రమాదేవి,రజిని, సిహెచ్ సాయి లక్ష్మి, ప్రసన్న, విమల, వేణుగోపాల్, సంతోష్, శరత్, హాజర్, ఫయాం, ధర్మారావు, తేజ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మంజుల



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఘట్‌కేసర్ మండలం ఎంపీపీఎస్ మైసమ్మ గుట్ట పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పసుల మంజుల(ఎస్జీటీ) గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రో, డీఈవో విజయ కుమారి చేతుల మీదుగా అందుకున్నారు. బోధనలో ఆదర్శవంతమైన ప్రతిభ కనబర్చినందుకుగాను అందుకున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించిన
ఎస్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వివిధ మండలాల నుంచి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న టీచర్లు సునీత(జీహెచ్ఎస్ మోండా మార్కెట్), ఇందిరా(జీపీఎస్ నెహ్రూ మెమోరియల్), శ్రీనివాస్(నాంపల్లి), రహీం(సైదాబాద్), ఈషా (బహదుర్‌పుర), విజయరాణి(జీపీఎస్ పాటిగడ్డ), విజయలక్ష్మి (జీహెచ్ఎస్, కళాసిగూడ), షఫీయుద్దీన్ జాఫర్, జీబీహెచ్ఎస్ 2వ లాన్సర్), మహమ్మద్ అబ్దుల్ రహీమ్ (జీపీఎస్ మురబ్ మొహల్లా), ఆసియా రేష్మా(జీహెచ్ఎస్ నాంపల్లి గాంధీ భవన్), అస్మా నాయబ్(జీహెచ్ఎస్ జీబీ గోషామహల్), అక్సా ఇమానా(జీపీఎస్ నాంపల్లి నం-2), అర్షియా నహీద్(జీజీపీఎస్ 1వ లాన్సర్)లను ఎస్టీయూ టీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎండీ ఇష్తకారుద్దీన్, ప్రధాన కార్యదర్శి పి.రామ సుబ్బారావు అభినందించారు.



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చిలకలగూడ దూద్‌బావిలో విద్యార్థులు స్వయం పాలనలో ఉపాధ్యాయులుగా చేశారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులుగా చేసిన విద్యార్థులు వారి అనుభవాన్ని చెప్పారు. సభ ప్రారంభానికి ముందు ఉపాధ్యాయులు విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులుగా చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

మట్టి గణపతిని పూజించాలని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి పిలుపునిచ్చారు. తార్నాక డివిజన్ లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం లో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి వారు మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించుకోవడానికి మట్టి గణపతిని ప్రతిష్ఠించడమే ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతుల వాడకంతో పర్యావరణానికి నష్టం జరుగుతుందని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుభాష్, అధికారులు, పలువురు ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ : వినాయక చవితి సందర్భంగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో బోరబండ బస్ స్టాండ్ వద్ద మట్టి వినాయకులను బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటి మేయర్ మొహమ్మద్ బాబా ఫసియుద్దీన్ సతిమణి హబీబా సుల్తాన పంపిణీ చేశారు. వార్డ్ ఆఫిసర్ విశ్వపతి, ఎస్ఎఫ్ఏలు, స్థానిక నాయకులు, నరసింహ, కవిత, దేవేందర్, లఖన్ నాయక్, మల్లేశ్, లక్ష్మమ్మ, లక్ష్మి, వైజయంతి, యాదమ్మ నర్స, రాము, తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట్ : మట్టి విగ్రహాలను పూజించాలని మహంకాళి ఏసీపీ సర్దార్ సింగ్ పిలుపునిచ్చారు. గురువారం రాంగోపాల్ పేట్ డివిజన్ సోమసుందరం వీధి లో మొక్కల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మట్టి వినాయకులను భక్తులకు అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీపీ మాట్లాడుతూ.... పూర్వం మట్టి విగ్రహాలనే పూజించేవారని, ఆ సాంప్రదాయాన్ని కొనసాగించే విధంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన మక్తాల ఫౌండేషన్ వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మక్తాల జలంధర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రకతి పరిరక్షణ కోసం మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 సంవత్సరాల నుంచి ఉచిత మట్టి గణపతుల పంపిణీ చేస్తున్నామని, పీఓపీ ద్వారా తయారు చేసే విగ్రహాల వల్ల నీటి కాలుష్యం ఏర్పడడమే గాక జలాశయాలలో ఉండే జలచరులకు కూడా చేటు చేస్తుందని, ఆ జలచరులను తిన్న మనుషులకు కూడా ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. మట్టి వినాయకులను పూజిస్తూ పర్యావరణాన్ని రక్షించడం మన మానవాళి బాధ్యతగా మక్తాల ఫౌండేషన్ వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళి ఇన్‌స్పెక్టర్ పరశురాం, మార్కెట్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు గోపాలపురం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కర్ చారి, సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ మాజీ ధర్మకర్త సదానంద్, వెంకటేశ్వర పెరుమాళ్ దేవస్థానం మాజీ ధర్మకర్త తేజ్ పాల్, ఫౌండేషన్ సభ్యులు సుబ్రహ్మణ్యం, శివ కుమార్ చారీ, శివరతన్, వెంకటేష్, పూర్ణ చందర్, రాజశేఖర్, ప్రకాష్, శ్రవణ్, వాణిశ్రీ, ప్రభు పాల్గొన్నారు.







వినాయక చవితి నిమజ్జన ఏర్పాట్ల కోసం కాప్రా, చర్లపల్లి చెరువులను మేయర్ గద్వాల విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జెడ్‌సీ హేమంత్ పాటిల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆయన తెలిపారు. చెరువుల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డీసీ జగన్, ఉప్పల్ డీసీ ఆంజనేయులు, ఏసీపీ, సీఐ, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్

శుక్రవారం | సెప్టెంబర్ 06, 2024 | www.navatelangana.com



విజయ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సాంప్రదాయ గురు వందన కార్యక్రమం ద్వారా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె. రాజేశ్వర్, డైరెక్టర్ కె. వీణ, ప్రిన్సిపాల్ డి. వెంగబాబు హాజరై వేడుకల నిర్వహణలో, పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గౌరవం, అభిమానానికి ప్రతీకగా ప్రార్థనలు చేసి, గురు వందనం చేస్తూ తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు అంకితం చేసిన నృత్యంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమంతో కార్యక్రమం ముగిసింది.

నవతెలంగాణ-కాప్రా

అక్కడ అనుమతులవసరం లేదంట..!

- ప్లాటో చోటా...పట్టా మరోచోటా
- టౌన్ ప్లానింగ్ ఉన్నా లేనట్టే
- టీఎస్ బీ పాస్ కొత్త భాష్యం నేర్పుతున్న బోడుప్పల్ కార్పొరేషన్ అధికారులు



నవతెలంగాణ-బోడుప్పల్

2019 నూతన పురపాలక చట్టం ప్రకారం కార్పొరేషన్ అనుమతులు లేకుండా ఎక్కడా నిర్మాణాలు చేపట్టినా నిర్మాణాలపై కఠిన చర్యలు ఉంటాయి. ఎవరైనా తమ స్థలంలో నిర్మాణం చేపడితే అది ఎంత స్థలమైన ఉదాహరణకు 70 గజాల లోపు స్థలంలో నిర్మాణం చేపట్టాలంటే దానికి కేవలం రూపాయి మాత్రమే చెల్లించి అనుమతులు పొందే వెసులుబాటు కల్పించింది. అనుమతులు కావాలనుకునే వారు సదరు స్థలానికి సంబంధించిన దస్తావేజులు సంబంధిత కార్యాలయంలో సమర్పించి అనుమతులు పొందాలనేది ఆ చట్టం సారాంశం కానీ బోడుప్పల్ కార్పొరేషన్‌లో మాత్రం సదరు చట్టానికి కొత్త భాష్యం నేర్పుతున్నారు అధికారులు.

పట్టా ఓచోటా ప్లాట్ మరోచోటా..

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న వారికి గత సర్కారు జీవో 58,59 ప్రకారం క్రమబద్ధీకరణ చేసి తెలంగాణ పట్టాలు అందజేసింది. అంత వరకు బాగానే ఉంది ఇక్కడే కొందరు భూ కబ్జాదారులు తెలంగాణ ఇంటి పట్టాలను దుర్వినియోగం చేస్తూ ఒక చోటా వచ్చిన పట్టాను మరో చోట చేపట్టే నిర్మాణాలను చూపిస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు.ఒక వేళ తెలంగాణ పట్టా ఉన్నా చేపట్టబోవు నిర్మాణానికి తప్పనిసరిగా టీబీపాస్ ప్రకారం నిర్మాణం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. కానీ బోడుప్పల్ కార్పొరేషన్ లో అలా జరగడం లేదు. పాత ఇండ్ల స్థానంలో కొత్త ఇండ్ల నిర్మాణం చేస్తున్నామని భూకాయించడం, అధికారులను మేనేజ్ చేయడం లాంటి కార్యక్రమలతో అసలు అనుమతులు తీసుకోవాలనే విషయాన్నే మరిచిపోవడంతో ఇక్కడ కబ్జాదారులకు కలిసి వస్తుంది.

టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఏం చేస్తున్నారు మరీ..

నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ శాఖలో అధికారులతో పాటు పదుల సంఖ్యలో ఉన్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది పర్యవేక్షణ లోపం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేపట్టిన నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా లేవా అనేది ఎక్కడ పర్యవేక్షించడం లేదు కదా.. 60 గజాల లోపే కదా దానికి అనుమతి అవసరం లేదంటూ ఎదురు సమాధానాలు చెప్పడం పరిపాటిగా మారింది. అసలు అనుమతులు ఎందుకు తీసుకోవాలో అనుమతి లేని నిర్మాణాల వల్ల జరిగే నష్టాలను వివరించి ప్రజలను చైతన్యవంతం చేయాల్సింది పోయి వారే తమకేం తెల్వదు అనే రీతిలో ఉంది టౌన్ ప్లానింగ్ సిబ్బంది పని తీరు...

టీఎస్ బీపాస్ ప్రకారం అనుమతులు ఉండాల్సిందే...

ఎన్ని గజాల స్థలమైన సదరు నిర్మాణానికి టీఎస్ బీపాస్ ప్రకారం నిర్మాణపు అనుమతులు పొందాల్సిందే.కార్పోరేషన్ పరిధిలో 70 గజాల లోపు చేపట్టే నిర్మాణలను రూపాయి నామమాత్రపు ఫీజు చెల్లించి అనుమతులు పొందాలి. పట్టా ఒక చోటా ఉండి ప్లాట్ మరో చోట నిర్మాణం చేపడితే ఖచ్చితంగా చర్యలు ఉంటాయి. అదే విధంగా పాత ఇంటి స్థానంలో కొత్తగా చేపట్టే నిర్మాణాలకు తప్పనిసరిగా అనుమతులు పొందాలి. లేని పక్షంలో వాటిపై దర్యాప్తు జరిపి తగు చర్యలు తీసుకుంటాం.

-జీ.రామలింగం, కమిషనర్ బోడుప్పల్ నగర పాలక సంస్థ.

గురువుల కృషి వెలకట్టలేనిది



- డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్
- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-జవహర్ నగర్

సమాజంలోని విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువుల కృషి వెలకట్టలేనిదని డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఆయన పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు... శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే, గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు అన్నారు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారని గుర్తు చేశారు. పాఠశాలలోని ప్రతి విద్యార్థిని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని చెప్పారు. విద్యార్థుల్లో భయాలను పోగొట్టి, ఆత్మ విశ్వాసాన్ని నింపి సమాజంలో నిలబెట్టాలని.. జ్ఞానాన్నే కాదు విలువలను, ధైర్యాన్ని, స్థైర్యాన్ని వారికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగ శ్రీమన్నారాయణ, ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ అజామొయినుద్దీన్, ఉపాధ్యాయులు రాజేందర్, ఉషరాణి, మల్లికార్జున్ రావు, కొండయ్య, విద్యార్థులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చెయ్యాలి



- మేయర్ విజయలక్ష్మి

నవతెలంగాణ-ఉప్పల్

గణేష్ ఉత్సవాలను, పురస్కరించుకొని, గణేష్ ఉత్సవాలు ప్రజలందరూ దిగ్విజయవంతంగా విజయవంతంగా, జరుపుకోవాలని, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎప్పటికప్పుడు సహాయ సహకారం అందించాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. గురువారం ఉప్పల్‌లోని నల్ల చెరువు సమీపంలోని గణేష్ నిమజ్జన కొలనును డిప్యూటీ మేయర్ శ్రీలత, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు.

ఉప్పల్ మేయర్ పర్యటనలో స్వల్ప వాగ్వాదం..

ఉప్పల్‌లో నగర మేయర్ గద్వాల విజయ లక్ష్మి, నల్ల చెరువు సందర్శనలో భాగంగా అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. మేయర్ వెంటనే కల్పించుకొని ఇరువర్గాలను సముదాయించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఈఈ నాగేందర్ పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం నాగారం మున్సిపల్ చైర్మెన్ ప్రాథమిక పాఠశాల, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ మాతృదేవో భవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, తల్లి దండ్రుల తర్వాత అంతటి ప్రేమను రాగాలు పంచి విద్యా బోధనలను నేర్పేవారు కేవలం గురువులు అన్నారు. అటువంటి వారిని ఈరోజు సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్ , కౌన్సిలర్ బిజినెస్ శ్రీనివాస్ గౌడ్ ఆర్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

నాగారం సెరినిటీలో ఉపాధ్యాయ దినోత్సవం..

మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దిటంలో గురువు కృషి వెలకట్టలేనిదని, అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం జరుపు కోవడం అదృష్టం అని నాగారం సెరినిటి పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత పేర్కొన్నారు. పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి మాట్లాడుతూ ఆదియుగం నుంచి ఆధునిక యుగం వరకు ఆయనే రుషి. జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు...సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు... ఆయనెవరో కాదు మనందరికీ విద్యాబుద్ధులు నేర్పే గురువు అన్నారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే....గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు.ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు అన్నారు. గురువులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ ఆల్వాల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..

ఆల్వాల్ : లయన్స్ క్లబ్ ఆఫ్ అల్వాల్ ఆధ్వర్యంలో అల్వాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ ఆల్వాల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైన జీహెచ్ఎం డీఆర్ జ్యోతి రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆమెతోపాటు లక్ష్మమ్మ లక్ష్మణ్, వెంకటయ్య, రమాదేవి రామకృష్ణ, కామేశ్వరి, సంగీత ,మెహర్ వాణి, గోదావరిలను సత్కరించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ అల్వాల్ నుంచి లయన్ జయంతి ,లయన్ సత్యనారాయణ లయన్ రవీంద్రన్, లయన్ అనిల్ రాజు, లయన్ కిష్టయ్య, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్రైస్తవ పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన గ్రంథాలయ చైర్మెన్





నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఏఎస్ రావు నగర్ సాయినాథపురంలోని ప్రశాంత్ గార్డెన్ లో గురువారం బ్యూటిఫుల్ బుక్స్ చెన్నై వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రైస్తవ పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర లైబ్రరీస్ చైర్మెన్ డాక్టర్ మహమ్మద్ రియాజ్ హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభకు అతిథులుగా రిటైర్డ్ అడిషనల్ డీజీపీ డాక్టర్ కూచిపూడి బాబురావు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ బి ఎక్సకీల్‌లు పాల్గొనగా, రాష్ట్ర పాస్టర్ ఎల్ఈఎఫ్) బ్రదర్ అబ్రహం ప్రార్థన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్స్ టీ జేఏసీ చైర్మెన్(మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా) డాక్టర్ కే.బి. నాగమయ్య, రెవ డాక్టర్ జీచారయ్య మాట్లాడుతూ పుస్తకాలఉపయోగాలు, పిల్లలకు పుస్తకాలు చదవడం అలవాటు చేయాలని, పుస్తకాల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. పుస్తక ప్రదర్శనలో బైబిల్స్, కామెంటరీస్, చిన్నపిల్లల బైబిల్స్ కదల పుస్తకాలు, భక్తుల జీవిత చరిత్రలు, అనేక రకాలైన డెకరేటింగ్స్ ఐటమ్స్ ఉంటాయని, ఈ పుస్తక ప్రదర్శనను సెప్టెంబర్ 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవ జాసన్ డేవిడ్, రెవ డాక్టర్ నవీన్ చిత్తయి పాల్గొన్నారు.

మోతులకుంట చెరువుకు మరమ్మతులు చేపట్టాలి



- పూడూరు గ్రామస్తులు

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండలం పూడూరు గ్రామంలోని మోతులకుంట చెరువుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు మార్కంటీ నాగరాజు, నీరుడి శ్రీరామ్, మేకల కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ గతంలో సైతం ఇరిగేషన్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఇర్షద్ దృష్టికి తీసుకెళ్లగా తూతూ మంత్రంగా వచ్చి పరిశీలించి వెళ్లిపోయారని విమర్శించారు. చెరువు తూము లీకేజీ అయ్యి దిగువన ఉన్న తమ పంట పొలాలు దెబ్బతింటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మోతులకుంట చెరువు అలుగును కొంతమంది ప్రయవేటు వ్యక్తులు కబ్జా చేయడం వలనే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపిసున్నారు. ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తూము లీకేజీ అయినా, అలుగు కబ్జా చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. తూము లీకేజ్ అవడం వల్ల చెరువులో వదిలిన చేప పిల్లలు చనిపోతున్నా యని పలువురు మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేశారన్నారు. ఇప్పటికైనా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇరిగేషన్ ఏఈ నిఖిత స్పందించి చెరువు అలుగు కబ్జాలపై,తూము లీకేజీలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

మట్టి గణపతులను పెడదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం...





- కాలనీకి ఒక్క గణపతి మండపాన్నే ఏర్పాటు చేసుకోండి
- మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్

నవతెలంగాణ-జవహర్ నగర్

మట్టి గణపతులను పెట్టి, పర్యావరణాన్ని కాపాడుదామని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ వీలైనంతవరకు కాలనీకి ఒక్క మండపాన్ని ఏర్పాటు చేసుకొని పూజలు నిర్వహించుకోవాలని కోరారు. పర్యావరణానికి అనుకూల మైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకుని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలతో నీటి కాలుష్యం పెరుగుతుందని గుర్తు చేశారు. పండుగలు చాలా ఉత్సాహంగా సంప్రదాయ సంగీత వాయిద్యాలు, దుస్తులు, మన వైభవాన్ని చాటి చెప్పే తలపాగా వంటి వాటిని ధరించి, పెద్ద ఎత్తున జరుపుకోవాలన్నారు. అప్పుడే మన సనాతన సంస్కృతి నిలబడుతుందన్నారు.

మండపాల దగ్గర సినిమా పాటలు, డీజేలకు బదులుగా హిందూ భక్తి పాటలు, సంగీతం, శ్లోకాలు పెట్టి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాలన్నారు. అనవసరపు హంగు ఆర్భాటాలకు దూరంగా ఉండాలన్నారు. కనీసం ఇప్పటి నుంచైనా నవరాత్రులు, మొదలైన పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకొని, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకొని ఇతరులకు మార్గదర్శకంగా ఉండాలని కోరారు.

ప్రతి ఒక్కరూ మట్టి గణేష్‌లనే పూజించాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలని ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య, ఆదిలీల ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీవాణి చందేల్ అన్నారు. శ్రీవాణి చందేల్ ఆధ్వర్యంలో గురువారం ఘట్కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో 100 మందికి ఉచితంగా మట్టి వినాయకులను చైర్ పర్సన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య, స్థానిక కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మైపాల్ గౌడ్, కౌన్సిలర్ సల్లూరి నాగ జ్యోతిలు ముఖ్య అతిథులుగా మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులు వాడి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలన్నారు. మట్టి వినాయకులనే మాత్రమే పూజించాలన్న నినాదాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ్, ఎన్ఎఫ్‌సి నగర్ వార్డు నెంబర్ 2 అధ్యక్షులు యాదగిరి రావు, ఎన్ ఎఫ్‌సీ నగర్ మహిళా నాయకురాలు మమతా శర్మ, ఆదిలీల ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి నల్ల నాగేంద్ర రావు, భబితారాణి, గజానంద్, బాల్రెడ్డి, నల్ల శివ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది



- కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని పీర్జాదిగూడ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం పునస్కరించుకొని పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 25వ డివిజన్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో డా,, సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రైమరీ, హైస్కూల్ ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎం కష్టయ్య, మంజులలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం పాఠశాలలోని విద్యా వాలంటరిలకు కార్పొరేటర్ తాను స్వంతంగా ఇస్తున్న వేతనాలను ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్ సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి,కాలనీవాసులు రవీందర్ చారి, మధు,రవీందర్ యాదవ్, భాను ప్రకాష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది : భీమిడీ జైపాల్ రెడ్డి



నవతెలంగాణ-శామీర్ పేట

సమాజంలోఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడీ జైపాల్ రెడ్డి అన్నారు. గురువారం తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వజ్జల శేశాంత్ (బన్నీ)యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి బాలేశ్, ఉపాధ్యాయులు ఎస్ హరికృష్ణ రెడ్డి, యమ్ తిరుమల ప్రసాద్, యన్ ప్రశాంత్ నాయక్, యస్ రమేష్ చంద్ర, యమ్ శేశి రేఖ, పావని సింధు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
4
శుక్రవారం | సెప్టెంబర్ 06, 2024 | www.navatelangana.com

ఘనంగా టీచర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

బొల్లారంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గురువారం ఘనంగా టీచర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధిక పాల్గొని విద్యార్థులకు భవిష్యత్ గురించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.



మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న నాచారం ఎంపీయూపిఎస్ స్కూల్ హెచ్‌ఎం .. నవతెలంగాణ-సిటీబ్యూరో

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మ దినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అత్యంత గౌరవం పొందే వ్యక్తి గురువు అని, అలాంటి వృత్తిలో ఉన్న ప్రతి ఉపాధ్యాయూ లకి అభినందనలు తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్ ఏ.మోహన్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయు లు తమ వృతినే ప్రవృత్తిగా ఎంచుకుంటారని అందులోనే తమ ఎదుగుదలని చూసుకుంటారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. లోకనాథం మాట్లాడుతూ సర్వేపల్లి రాధా కృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని మనం ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందకరమని పేర్కొన్నారు. ఆయన అడుగుజాడల్లో ఉపాధ్యాయులుగా మంచి మార్గాన్ని ఎంచుకుని భావి తరాలకు ఆదర్శప్రాయం అవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక్కో విభాగానికి సంబంధించిన ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందచేశారు. ఎల్లప్పుడూ పాఠాలు చెప్పే ఉపాధ్యాయులకు ఆట విడుపుగా పలు పోటీలు నిర్వహించి, అందులో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందచేశారు. కళాశాల చైర్మెన్ జె నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా. ఏ మోహన్ బాబు, ప్రిన్సిపాల్ డా.ఆర్. లోకనాథం, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డా.వెంకట్రావు, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా వ్యవహరించాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను విద్యార్థులకే కాకుండా, అందరికీ తెలియాలనే ఉద్దేశ్యంతోనే గురు పూజోత్సవాన్ని జరుపుకుంటారని, విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండేలా ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి, డా.సర్వేపల్లిరాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచి వారికి నచ్చిన ఉపాధ్యాయులను రోల్ మోడల్‌గా భావించి వారి భాష, ఆహార్యాన్ని, నడవడికను అనుసరిస్తూ ఉంటారని, అందుకే ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండేలా వ్యవహరించాలి అన్నారు. ఉపాధ్యాయ వృత్తి మీద సమాజం ఆధారపడి ఉంటుందని, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దితేనే సమాజం బాగుంటుందని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయుల ద్వారా లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, మీరు ఇచ్చే ఫలితాలు, ర్యాంకులతోనే మార్కులతోనో కాకుండా వారి జీవితాలను మౌల్డ్ చేసేలా ఉండాలని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు అందించే అవార్డులు కొలమానం కాదని, టీచర్లందరు ఉత్సాహంగా విధులు నిర్వహిస్తూ పిల్లలను ఇన్ స్పైర్ చేయాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్ ది ప్రధాన మైన పాత్ర ఉంటుందన్నారు. అత్యంత గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అభిప్రాయపడ్డారు. జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి జిల్లా కలెక్టర్‌కు, అదనపు కలెక్టరుకు జ్ఞాపికను అందజేసారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను మెమొంటోతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,130 డివిజన్ సుభాష్ నగర్‌లోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ శ్రీనివాస గౌడ్ గురుపూజోత్సవం వేడుకలను ప్రారంభించారు. అధ్యాపకులందరికీ విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యావేత్త, మాజీ రాష్ట్రపతి 'భారతరత్న' సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ, సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుల బాధ్యత చాలా గొప్పదని పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తితో ఉపాధ్యాయులు, సమాజంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరెస్పాండెంట్ మండవ సునీత, వైస్ ప్రిన్సిపల్ లత, ఇన్‌చార్జి పల్లవి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



సూరారంలోని దీక్ష పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మెన్ పి శివయ్య విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మాజీ రాష్ట్రపతి, భారతరత్న, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై బోధించిన తీరును ఆయన అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ శివయ్య మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి తనకన్నా ఉన్నతమైన స్థానంలో ఉండాలని, సమాజంలో గౌరవాన్ని దక్కించుకుంటే అదే తమకు గర్వకారణంగా భావిస్తామని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి పిల్లలను మంచి వ్యక్తులుగా భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువులదే కీలకపాత్ర 'గు' అంటే చీకటి . 'రు 'అంటే తొలగించు అని అర్థం... అజ్ఞానమనే చీకటిని తొలగిస్తాడు కాబట్టే గురువు అని పేరు వచ్చిందన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన నార్త్ సిటీ ప్రిన్సిపాల్ కె.రమాదేవి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న, డాక్టర్ సర్వేపల్లి రాధాకిషన్ జయంతిని పురస్కరించుకొని రంగారెడ్డి మల్కాజ్గిరి విద్యాశాఖ గురుపూజోత్సవ వేడుకలను సెప్టెంబర్ 5న ఘనంగా నిర్వహించింది. గురుపూజోత్సవ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందించింది.విద్యా బోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సూరారం నార్త్ సిటీ హై స్కూల్ ప్రిన్సిపల్ కే.రమాదేవి ఉత్తమ టీచర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నార్త్ సిటీ స్కూల్ ప్రిన్సిపల్ కే.రమాదేవి మాట్లాడుతూ... విద్యార్థులలో క్రమశిక్షణను, జ్ఞానాన్ని పెంపొందించి లక్ష్యం పట్ల అవగాహనను కలిగించి వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. సమాజంలో అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి గొప్పదన్నారు.

గడువులోగా లక్ష్యాలను సాధించాలి



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇందిరా మహిళ శక్తిలో పథకాలను నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను సాధించి లబ్ధిదారులకు లబ్ది చేకూరేలా చర్యలు తీసుకవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారులను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. గురువారం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న 12 అంశాల పై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా మహిళా సంఘాల సభ్యులు, సాధారణ పెట్టుబడి సమూహాలు, సూక్ష్మ సంస్థలు ద్వారా 7 కొత్తయూనిట్లైన బ్యూటిషియన్, మైక్ అండ్ లైటింగ్, డెకరేషన్, ఫుడ్ క్యాంటీన్, ఫోటో గ్రఫి, ఈవెంట్ మేనేజ్మెంట్, కన్స్ట్రక్షన్ యూనిట్ల టార్గెట్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలని సూచించారు. ఈ యూనిట్లను కలిపిగ్రూపులుగా ఏర్పాటు చేసి గ్రూప్ టార్గెట్లను పూర్తి చేయాలన్నారు. వీటిలో ఫుడ్ క్యాంటీన్లకు స్థలం సమస్య ఉంటే మొబైల్ ఫుడ్ కోర్టులను తీసుకోవాలన్నారు. ఈ పనులన్నింటిని నవంబరు చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. డిఆర్డిఓ అధికారి సాంబశివ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో గురువుల కృషి ఎనలేనిది



- రాజధాని పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ యాద నరేంద్ర గుప్తా

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సమాజంలో అక్షరజ్ఞాని, గురువు కృషి ఎనలేనిదని రాజధాని పాఠశాల చైర్మెన్ కరస్పాండెంట్ యాద నరేంద్ర గుప్తా అన్నారు.గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని జగద్గిరిగుట్ట పరిధి, పాపిరెడ్డి నగర్‌లో గల రాజధాని హై స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకుంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఆచార్య దేవోభవ అన్నానుడిని సార్ధకత చేసేందుకు నిత్యం పాటుపడే గొప్ప వ్యక్తులు ఉపాధ్యాయులేనని అన్నారు. విద్యార్థుల భవితకు మార్గదర్శకులుగా ఉంటూ సన్మార్గంలో నడిపిస్తూ ఉత్తములుగా తీర్చిదిద్దేది అధ్యాపకులేనన్నారు. అంతకు ముందు విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలతో పాటు, తరగతి గదుల్లో పాఠ్యాంశాలు ఉపాధ్యాయుల వలె అనుకరణతో బోధిస్తూ అందరిని ఉత్తేజపరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యజమాన్యం బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్లు యాద రేణుక, యాద కార్తీక్ గుప్త, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వరద నీటి కాలువ పనులు పూర్తి చేయాలి



- ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉష ముళ్ళపూడి రోడ్డులోని ఇండియన్ బ్యాంక్ నుంచి ఎల్లమ్మ చెరువు అలుగు వరకు, రూ. 2 కోట్ల నిధులు అంచనావ్యయంతో చేపడుతున్న, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జీహెచ్‌ఎంసీ ఇంజనీ రింగ్ విభాగం, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుం డా, త్వరితగతిన వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేయాలని తెలిపారు. వర్షాకాలంను దృష్టిలో పెటుకొని, పనులు వేగవంతం చేయాలని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని పేర్కొన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడ దని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతలు, నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా సన్నద్ధం కావాలన్నారు. అదేవిధంగా జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులు సమన్వయంతో పని చేసి పనులలో పురోగతి సాధించా లని తెలియచేసారు. వరద నీటి కాల్వ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు ఈ.ఈగోవర్ధన్ గౌడ్, ఏ.ఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, జలమండలి అధికారులు డీజీఎం నాగప్రియ, మేనేజర్ ప్రశాంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే..

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు నుండి తులసి వనం వరకు రూ.30 లక్షల అంచనా వ్యయంతో, జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పై మంజీర పైప్ లైన్ వాల్వ్‌లు అడ్డంకిగా మారడం వలన, రోడ్డు విస్తరణకు అడ్డంకిగా మారిందన్నారు. జలమండలి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, వాల్వ్‌ను రోడ్డు పక్కకు జరిపేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలియచేసారు. ఎన్నో ఏండ్ల ట్రాఫిక్ సమస్య నేటితో తీరుతుందన్నారు. ప్రజల సౌకర్యార్థం, ప్రజావసరాల దృష్ట్యా, మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. రద్దీ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. రోడ్డు విస్తరణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని ఎమ్మెల్యే అధికారులకు తెలియచేసారు. రోడ్డు విస్తరణ వలన ట్రాఫిక్ తగ్గి, సమయం, వాహనాల ఇంధనం తగ్గునని, ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని పేర్కొన్నారు. రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ తగ్గించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక ఫ్లై ఓవర్‌లు, రోడ్లు, లింక్ రోడ్లు పూర్తి చేశామని తెలియ చేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ శక్తులా కృషి చేస్తానని, శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానాని ఎమ్మెల్యే తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో అధికారులు ఈ.ఈ గోవర్ధన్ గౌడ్, ఏ.ఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, జలమండలి అధికారులు డీజీఎం నాగప్రియ, మేనేజర్ ప్రశాంతి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్,శివరాజ్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, రాజిరెడ్డి, విష్ణు, అర్జున్, ఇంతియాజ్, ధనుంజయ్, మదన్ కుమార్, శ్రీకాంత్, లక్ష్మణ్ కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఆదినారాయణకు సన్మానం

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక
- కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్, డీఈఓలతో సన్మానం, సర్టిఫికెట్ అందజేత



నవతెలంగాణ-దుండిగల్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో "ఉపాధ్యాయుల దినం"పురస్కరించుకొని .ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రయివేటు పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక చేశారు. ప్రయివేటు పాఠశాలలో 4గురులో ఒకరైనా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి రాజీవ్ గాంధి నగర్‌కు చెందిన శ్రీ విద్యా భారతి హైస్కూల్ కరస్పాండెంట్ యు ఆదినారాయణ ఎంఎ, బిఈడి ఎంపిక కావడం జరిగింది. ఈ మేరకు గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఐఏఎస్, చేతులమీదుగా డిప్యూటీ కలెక్టర్ విజయేందర్, డిఈఓ విజయ రాణిలతో కలిసి ఆదినారాయణను సన్మానించి, సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సంఘం నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికలో గదుల నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-పెద్ద అంబర్‌పేట్

పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల అభివృద్ధికి తాము పూర్తిగా సహకరిస్తూ ముం దుకు వెళ్తున్నామని పెద్ద అంబర్‌పేట కౌన్సిలర్లు అన్నా రు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ పసుమాములు రోడ్డులో గల స్మశాన వాటికలో స్నానపు గదులు ఇతర అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం 49 లక్షలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పరిధిలో గల వార్డులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అంచలంచెలుగా ముందుకు వెళ్తున్నామని, రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సిద్ధంకి కృష్ణారెడ్డి, దండం కృష్ణారెడ్డి, పసుల రాజేందర్, నాయకులు వడ్డేపల్లి విజయేందర్ రెడ్డి, బోర్ర సురేష్, స్థానికులు పాల్గొన్నారు.

మట్టి గణపతులను ప్రతిష్టించండి : ఉప్పల శ్రీనివాస్



నవతెలంగాణ- నాగోల్

మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. గురువారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మెన్ భావన శ్రీనివాస్ ఆధ్వర్యంలో చింతల రజినీకాంత్ గుప్త, ఐవీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సౌజన్యంతో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భరత్ కుమార్, లోకేష్ గుప్తా, కిరణ్, అభిషేక్, భరత్ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫలక్ నూమా
ఆర్.ఓ.బీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



- కమిషనర్ ఆమ్రపాలి కాట

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫలక్ నూమా ఆర్.ఓ.బీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ ఆమ్రపాలి చార్మినార్ జోన్ లో పర్యటించి చేపట్టనున్న ప్రతిపాదిత అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె బండ్లగూడ ఫ్లైఓవర్ జంక్షన్ పనులను పరిశీలించారు. బండ్లగూడ నుండి ఎర్రకుంట వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ, తులసీ నగర్ నుండి గౌస్ నగర్ వయా మైలార్ దేవల పల్లి కాటేదాన్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు, ట్రిబ్యునల్ నుండి టిప్పు ఖాన్ మజీద్ వరకు, ఇంజన్ బౌలి, బాబా బజార్ నుండి భవాని నగర్ వరకు షేక్ ఫైజ్ కమాన్ నుండి డబీర్ పుర ఫ్లైఓవర్ వరకు ప్రతిపాదిత రోడ్డు విస్తరణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఫలక్ నూమాలో చేపట్టనున్న ఆర్.ఓ.బీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాజక్టు సీఈ దేవానంద్, ఎస్ఈ దత్తు పంత్, చార్మినార్ జోన్ సిటీ ప్లానర్ మాజిద్, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీర తెలంగాణ పోరాటయోధులను స్మరించుకోవాలి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి



నవతెలంగాణ-పెద్ద అంబర్‌పేట్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వాస్తవ చరిత్రను ప్రచారం చేస్తూ ఈ నెల 7న రావినారాయణ రెడ్డి జయంతి నుంచి 17వ తేదీ వరకు వీర తెలంగాణ యోధులను స్మరించుకోవాలనే సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలం భూ పోరాట కేంద్రం రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ 3లో గురువారం వీర తెలంగాణ ప్రజా పోరాట చరిత్ర పుస్తకాన్ని నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని కొన్ని రాజకీయ మతతత్వ పార్టీలు హిందూ, ముస్లిం పోరాటంగా చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రజా పోరాటంగా, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భూమి కోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అన్ని వర్గాల ప్రజలు నడిపిన మహా ప్రజా పోరాటంగా ఎందరో బుద్ది జీవులు తమ మాన ప్రాణాలను పణంగా పెట్టి, త్యాగాలు చేసిన ఉద్యమంగా చరిత్రలో లిఖించబడిందని, అంతటి గొప్ప ఉద్యమాన్ని వక్రీకరిస్తే కమ్యూనిస్టు పార్టీ ఊరుకోదని హెచ్చరించారు. తెలంగాణ సాయిధ రైతాంగ పోరాటానికి పిలుపునిచ్చిన సెప్టెంబర్ 11 తారీకు ప్రత్యేకత ఉందనే విషయాన్ని ప్రజాస్వామిక వాదులు, పార్టీలు తెలుసుకోవాలని, వీర తెలంగాణ యోధుల చరిత్రను త్యాగాలను స్మరించుకుంటూ నేటి సీపీఐ శ్రేణులు, నాయకులు భూ పోరాటాలు నిర్వహించాలని కోరార. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, కేతరాజు నర్సింహ, వంశీ వర్ధన్, తైలి మధు, మండల నాయకులు పొన్నాల యాదగిరి, దాసరి ప్రసాద్, నారాయణరెడ్డి, నారాయణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నాగోల్ చెరువును సందర్శించిన మేయర్ విజయలక్ష్మి



నవతెలంగాణ - నాగోల్

గణేష్ ఉత్సవాల సందర్భంగా విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి గురువారం కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్, జీహెచ్ఎంసీ పోలీస్ అధికారులతో కలిసి నాగోలు చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాబోయే గణేష్ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని గణేష్ నిమజ్జనం వేడుకలు సజావుగా, ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు. మట్టి వినాయకులను వినియోగించి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్, జీహెచ్ఎంసీ వివిధ విభాగ అధికారులు, పోలీస్ అధికారులు, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల సురేంద్రనాథ్ యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని వినతి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత నాయకులు గడ్డం వెంకటేష్, తిమ్మని గిరీష్, బొర్ర రవి కుమార్ మాదిగలు గురువారం రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 75/1లోని 2200 గజాలు కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన కొందరు రాజకీయ నాయకులు కబ్జా చేస్తున్నారని, ఆ స్థలాన్ని ప్లాట్లుగా చేసి అక్రమంగా అమ్ముకోవడం జరిగిందని ఆరోపించారు. ఈ విషయాన్ని గతంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్‌కు, బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలను అందజేసినట్టు తెలిపారు. అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భూ కబ్జాదారులపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ దళిత నాయకులు నేరేడు శ్రీరాములు, పగడాల ఉమేష్ పాల్గొన్నారు.

వర్షాకాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీ



నవతెలంగాణ - చంపాపేట్

ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీ అన్నారు. ఈ మేరకు ఆమె గురువారం విలేకర్లతో మాట్లాడుతూ.. భారీ వర్షాల కారణంగా అధికారులు ప్రజలకు సమ స్యలు తలెత్తకుండా అప్రమంతంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా డ్రయి నేజీ, మ్యాన్ హెూల్స్ వ్యవస్థను పరిశీలించి.. సమ్యలు ఉన్న చోట వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే విద్యుత్ స్తంభాల సమీపంలో చెట్లు, గడ్డి పెరగకుండా చూడాలని, తుప్పు పట్టిన స్తంభాలను గుర్తించి వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు కాలనీల్లో ఎప్పటికప్పుడు చెత్త, చెదారం లేకుండా చూడాలని సూచించారు. వర్షపు నీరు నిల్వ ఉన్న చోట ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఒకవేళ సరూర్‌నగర్ చెరువు నిండితే శంకే శ్వర్ బజార్, సింగరేణి కాలనీ ప్రజలకు సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వారిని సింగరేణి కాలనీ కమిటీ హాల్, శంకేశ్వర్ బజార్ లోని ప్రభుత్వ పాఠశాలలకు తరలించేలా చూడాలన్నారు. హుస్సేన్ సాగర్, గండిపేట చెరువు గేటు ఎత్తితే శాలివాహన నగర్, తీగలగూడ పరిధిలోని పలు వార్డ్ ఆఫీ సును, అఫ్జల్ హాల్ ను ప్రజలకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వ కార్యాలయాన్ని వినియోగించుకోవాలన్నారు. పాత ఇల్లు గోడలు, చెట్లు కూలేవిధంగా ఉంటే వెంటనే ఈ నెంబర్ 9063423994కి సమాచారం అందించాలని కోరారు.

తుర్కయంజాల్‌లో
పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుంచేందుకు పాలకవర్గం కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 8, 9, 10, 11, 12, 21, 22, 18, 19 వార్డుల్లో రూ.8.96కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ, స్థానిక కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జోరుగా



కొనసాగుతున్నాయన్నారు. అన్ని వార్డులకు విరివిగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పాలకవర్గం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనులకు కార్యరూపం ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, రేవల్లె హరితాయాదగిరి, మేతరి అనురాధ దర్శన్, గుండా భాగ్యమ్మ ధన్ రాజ్, పుల్లగుర్రం కీర్తనా విజయానంద్‌రెడ్డి, సీనియర్ నాయకులు సామ భీమ్ రెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, డా. రాగ్యా నాయక్, పన్నాల మధుసూదన్‌రెడ్డి, కొత్తకుర్మ కుమార్, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, డీఈ సత్యనారాయణ, ఏఈ బిక్షపతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తమ ప్లాట్లను
కబ్జా చేస్తున్నారని బాధితుల ఆందోళన





నవతెలంగాణ-పెద్ద అంబర్‌పేట్

గ్రామపంచాయతీ లేఔట్‌లో తాము కొనుగోలు చేసిన ప్లాట్స్‌లోకి కొంతమంది కబ్జాదారులు రానివ్వడం లేదని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరుకు చెందిన బద్దం భూపాల్ రెడ్డి, గ్యారాల హరిబాబు ఆరోపించారు. కుంట్లూరులో గురువారం తమ ప్లాట్ల వద్దకెళ్లి కబ్జాదారులు చేస్తున్న వ్యవహారాన్ని వివరిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాల క్రితం కొన్న తమ ప్లాట్ల పరిధిలోకి తాము వెళ్తుంటే పక్కనున్న ఇతర ప్లాట్ల యజమానులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సర్వేనంబర్ 201లో చేసిన లే అవుట్ వెంచర్లో 541, 542 నంబర్ గల ప్లాట్లు తాము గతంలో కొనుగోలు చేశామన్నారు. తమ ప్లాట్ల పరిధిలోకి తమను వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గ్రామపంచాయతీ అనుమతులతో ఉన్న ఈ వెంచర్‌లో ఇతర వ్యక్తులు ప్రహరీ నిర్మించి రోడ్లను కబ్జాలు చేస్తూ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. అడ్డుకునేందుకు వెళ్తున్న తమను దూషిస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. తమ ప్లాటులో సైతం గుంతలు తవ్వుతూ ప్లాట్లు పనికిరాకుండా చేస్తున్నారని, ఇదేంటి అని ప్రశ్నిస్తే ఈ ప్లాట్లు తమవి కావని అంటూ బెదిరిస్తున్నారని అన్నారు. పైగా తమ ప్లాట్లను వారికి విక్రయించాలని ఒత్తిడి తెస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. చుట్టూ నిర్మించిన ప్రహరిని కూల్చివేయాలని గతంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డికి ఫిర్యాదు చేయగా పాక్షికంగా కూల్చివేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. రోడ్లు కబ్జా అవుతున్న కూడా అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. తమ ప్లాట్లను తమకు కాకుండా చేస్తున్న వారిపై ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే రాచకొండ కమిషనర్‌ను సైతం కలిసి తమ ఆవేదన వివరిస్తామని అన్నారు. నిజ నిజాలు పరిశీలించి అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

బీటీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి..త్వరగా పూర్తి చేయాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌లో గణేష్ చౌక్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జరిగిన చర్చ మేరకు వారి ఆదేశానుసారం జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్ లతో కలిసి పరిశీలించారు. ఈ



సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాలాపూర్ గ్రామం నుండి చాంద్రాయణగుట్ట వరకు గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు అనంతరం గణేష్ శోభాయాత్ర కోసం రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, డీఈఈ జ్యోతి రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రఘునందన చారి, కార్పొరేటర్ ఎర్ర మహేశ్వరి జైహింద్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి, నాయకులు వంగేటి కొండల్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, వంగేటి రాఘవ రెడ్డి, సంరెడ్డి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల
విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ప్రభుత్వం

- గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల విద్యా వ్యవస్థను అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ గ్రామంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ మంత్రిని ఏర్పాటు చేయకుండా విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తుందని, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల సమస్యలను పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కనీస సౌకర్యాలను కల్పించకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగడానికి మంచినీరు లేక నాణ్యమైన ఆహారం అందించలేక పేద విద్యార్థుల భవిష్యత్తుతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతూ నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాదర్‌గుల్ రైతు సేవ సహకార సంఘం బ్యాంకు చైర్మెన్ మర్రి నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, నాయకులు ఎల్బల సుదర్శన్ రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, కే.జంగయ్య, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



స్పెక్ట్రా రియల్ ఎస్టేట్
యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ



నవతెలంగాణ-ఎల్బీనగర్

స్పెక్ట్రా రియల్ ఎస్టేట్ యాజమాన్యంపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం విలేకరులతో వారు మాట్లాడుతూ ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ చౌరస్తాలో ఉన్నటువంటి స్పెక్ట్రా రియల్ ఎస్టేట్ కార్యాలయం భారీ మోసం చేశారని ఆరోపించారు. ఆందోళన చేస్తున్న బాధితులను బెదిరిస్తున్నారన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అండగా ఉంటుందని తెలిపారు. ఎవరైతే పేద మధ్యతరగతి ప్రజల దగ్గర నుండి ప్లాట్ల పేరుతో మోసం చేసి తీసుకున్న రూపాయలను తిరిగి ఇచ్చేవరకు వారికి అండగా ఉంటామని అన్నారు. వెంచర్ల పేరుతో లెక్కలేనన్ని రియల్ ఎస్టేట్ సంస్థలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయని, వివిధ ప్రాంతాల నుండి గ్రామాల నుండి అమాయక ప్రజల నుండి పేద మధ్యతరగతి వారి నుండి డబ్బులు వసూలు చేసి లక్షల రూపాయలు తీసుకోని పాట్లు ఇవ్వకుండా డబ్బులు తిరిగి ఇవ్వడం లేదు అన్నారు. డబ్బులు ఇవ్వలేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. డబ్బులు తీసుకోవడమే కాకుండా వారి పేరు మీద రిజిస్ట్రేషన్ కూడా చేయకుండా ఎన్నో రోజులుగా కార్యాలయం చుట్టూ తిరిగి నానా ఇబ్బందులు పడుతున్నటువంటి బాధితులు వందల సంఖ్యలో ఉంటారని పేర్కొన్నారు. బాధితులు ఆఫీస్‌కు వచ్చిన సందర్భంలో ప్రయివేట్ సెక్యూరిటీతో వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి స్పెక్ట్రా రియల్ ఎస్టేట్ యజమాన్యంపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మన్సూరాబాద్‌లో పర్యటించిన మేయర్



నవతెలంగాణ-హయత్‌నగర్

మన్సూరాబాద్ కార్పొరేటర్ విజ్ఞప్తి మేరకు నగర మేయర్ గద్వాల విజయ లక్ష్మి మన్సూరాబాద్‌లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్‌కు సంబంధించిన కాలనీలల్లో 3.68 లక్షల రూపాయలతో సీసీ, బీటీ రోడ్ల అభివృద్ధి పనుల ప్రతిపాదనలను మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మేయర్ మాట్లాడుతూ నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెద్ద చెరువు సంరక్షణకు, సుందరీకరణ అభివృద్ధి, హాకీమాబాద్ కాలనీ నుండి బాక్స్ నాలా నిర్మాణం బీరప్ప గుడి వరకు కొనసాగింపు పనులు తదితర విషయాల పై ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. వినాయకుల నిమజ్జనాల కొలనుల కనెక్టింగ్ సీసీ, బీటీ రోడ్లను గుంతలు లేకుండా మరమ్మత్తులు, రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లకొమ్మలను ట్రిమ్మింగ్ కరెంట్ స్తంభాల వైర్లు ప్రమాదకరంగా ఉండకుండా తగు చర్యలు చేపడతామని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని, నిర్వాహకుల సలహాలు సూచనల మేరకు కావాల్సిన సౌకర్యాలు పలు శాఖల అధికారులు సమన్వయం చేస్తూ ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ డీసీపీ ప్రవీణ్ కుమార్ రెడ్డి, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, వనస్థలిపురం ఏసీపీ కాశి రెడ్డి, వాటర్ వర్క్స్ అధికారులు, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులు వివిధ కాలనీల సంక్షేమ సభ్యులు పాల్గొన్నారు.

బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు ప్రత్యేక నిఘా

- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

నవతెలంగాణ - బడంగ్‌పేట్

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. బాలాపూర్ గణనాథుడి వద్ద ఏర్పాట్లను మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, మహేశ్వరం జోన్ ఏసీపీ లక్ష్మికాంత్ రెడ్డిలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో సీసీ కెమెరాలు, భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ డీసీపీ తెలిపారు. బాలాపూర్ సీఐ భూపతి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించిన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వివిధ మండలాల నుంచి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న టీచర్లు ఏ. సుధాకర్(జీహెచ్ఎస్ మాదన్నపేట), షేక్ నఫీసా(జీపీఎస్ ఎల్లారెడ్డి గూడ), వి.డి సత్యనారాయణ రెడ్డి (జీహెచ్ఎస్ అడ్డగుట్ట), కె.అఖిల దేవి (జీహెచ్ఎస్, బీకే గూడ), తుమ్మ ప్రమీల(సెయింట్ పౌయిస్ స్కూల్), బీరం సునీల్ కుమార్(జీజీహెచ్ఎస్ కాచిగూడ)లను టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సింహాచలం, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జి.రాజారావు, ప్రధాన కార్యదర్శి ఏ.శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షులు ఈ.నాగరాజు, జిల్లా కార్యదర్శి భాషా, కమిటీ సభ్యులు హేమలత, లావణ్య తదితరులు పాల్గొని అభినందించారు.



రాచకొండ కమిషనరేట్‌లో భారీగా ఫోన్ల రికవరీ

- రూ.2కోట్ల విలువైన 591 ఫోన్లు బాధితులకు అందజేత
- ఈ ఏడాది 3213 సెల్‌ఫోన్లను రికవరీ చేశాం
- రాచకొండ సీపీ సుధీర్‌బాబు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రూ.2కోట్ల విలువైన 591 ఖరీదైన సెల్‌ఫోన్లను రికవరీ చేశారు. నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ సుధీర్‌బాబు బాధితులకు సెల్‌ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. రోజురోజుకు అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో సెల్‌ఫోన్ల వినియోగం పెరిగిపోతోందని సీపీ తెలిపారు. కొందరు సులువుగా డబ్బులు సంపాదించాలని సెల్‌ఫోన్లను చోరీ చేస్తుండడంతోపాటు మరికొందరు బాధితుల చేతిలోనుంచి ఫోన్లను లాక్కెళ్లడం జరుగుతుందని వివరించారు. ఇంకొన్ని సందర్భాల్లో వినియోగదారులు సెల్‌ఫోన్లు పోగొట్టుకుంటే వాటిని ఇతరులు ఉపయోగిస్తున్నారని తెలిపారు. కొందరు స్నాచర్లు పోలీసులకు పట్టుబడకుండా ఐఎంఈఐ నెంబర్లను మార్చి విక్రయిస్తున్నారన్నారు. సెల్‌ఫోన్ల చోరీ చేస్తున్న ముఠాలపై ప్రత్యేక నిఘా వేశామని సీపీ తెలిపారు. సీసీఎస్, ఐటీ సెల్ విభాగం నేతృత్వంలో 'సీఇఐఆర్' పోర్టల్‌ను ఉపయోగించి 25 రోజుల్లోనే రూ.2కోట్ల విలువైన 591 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామన్నారు. సెల్‌ఫోన్ల బాధితులు ఫిర్యాదు రావడంతో ప్రత్యేక బృందాలను సైతం రంగంలోకి దించామన్నారు. ఎల్బీనగర్‌లో జోన్‌లో 339 సెల్‌ఫోన్లను రికవరీ చేయగా, భోనగిరిలో 103, మల్కాజ్‌గిరిలో 149 మొత్తం 591 సెల్‌ఫోన్లను రికవరీ చేశామని తెలిపారు. ఈ ఏడాది 3213 సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు. ఎవరైనా సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నా, చోరీకి గురైనా సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీపీ వీ.అరవింద్ బాబు, అదనపు డీసీపీ ఎం.శ్రీనివాసులు, ఎస్‌వోటీ, సీసీఎస్, ఎల్బీనగర్, మల్కాజ్‌గిరి, భోనగిరి జోన్ల పోలీసులు, ఐటీ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించిన పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వివిధ మండలాల నుంచి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న టీచర్లు దేవేందర్ రెడ్డి(జీహెచ్ఎస్ లాలా పేట), సురేందర్ గౌడ్(జీహెచ్ఎస్ రాజ్‌భవన్), అశోక్ కుమార్ (జీహెచ్ఎస్ బండి మేట్), శ్రీనివాస్(జీహెచ్ఎస్ ముషీరాబాద్), రేణుక(జీపీఎస్ శ్రీరాంనగర్)లను పీఆర్‌టీ యూటీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు బి. మధు సూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.తిరుపతి రెడ్డి అభినందించారు.

'ఆటో కార్మికుల సమస్యలపై రవాణా శాఖ మంత్రికి వినతి'



- దళిత జన సమితి కార్మిక విభాగం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల 50 వేలకు పైగా ఆటో కార్మికులు ఉన్నారని, కావున రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని తాము స్వాగతిస్తున్నామని, కానీ ఆ పథకంతో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తూ ఉపాధి పొందే ఎంతో మందికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపకపోవడం బాధాకరమని దళిత జన సమితి (డీజేఎస్) రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్, దళిత జన కార్మిక విభాగం (డీజేకేవీ) రాష్ట్ర ఇంచార్జ్ బొజ్జ రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం దళిత జన కార్మిక విభాగం నేతలు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం మంత్రిని శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేటు సంస్థలైన ఓలా, ఉబర్, రాపిడోలు వచ్చిన తర్వాత ఆటో కార్మికులకు గిరాకీలు సరిగ్గా లేక ఆటో ఈఎంఐలు, ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఆటో కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఆటో కార్మికుల ఉపాధి కోసం ప్రతి నెల వారి బ్యాంకు ఖాతాలో నేరుగా రూ.10 వేలు జమ చేయాలని, కార్మికులకు ఉచిత వైద్యం, వారి పిల్లలకు ఉచిత విద్యతో పాటు వైద్యం అందజేయాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని, ఆటో మీటర్ చార్జీలను పెంచి ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందజేయాలని, రోడ్డు టాక్స్, ఆర్టీఏ పోలీస్ అధికారుల జరిమానాలు, వేధింపులు భరించలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ఆటో కార్మికులకు వాటి నుండి ఉపశమనం కలిగించాలని కోరారు. ప్రైవేట్ ఫైనాన్సియర్ల ఆగడాలు అరికట్టాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. ఇన్సూరెన్స్, ఫిట్ నెస్ ధరలు తగ్గించాలని, వయస్సు పైబడ్డ ఆటో కార్మికులకు ప్రతి నెల రూ.5 వేల పెన్షన్ సదుపాయం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత జన సమితి ఉప్పల్ నియోజక వర్గ మైనార్టీ సెల్ ఇంచార్జ్ సయ్యద్ మాజీద్, నాయకులు ఇప్పల కుమార్, పులి శ్రీకాంత్, సంజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి



- ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జీ. రామేశ్వర్‌రావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గురు బ్రహ్మ.. గురు విష్ణు గురు దేవోమహేశ్వర.. అన్నారు పెద్దలు. మనకు విద్యాబుద్ధులు, చదువు సంస్కారం నేర్పించిన గురువు త్రిమూర్తులతో సమానం అన్నారని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జీ. రామేశ్వర రావు తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం కాలేజ్ సెమినార్ హాల్‌లో ఆయన మాట్లాడుతూ సృష్టిలో తల్లిదండ్రుల తరువాత గురువుకు మాత్రమే స్థానముందన్నారు. ఒక విత్తనం మహా వృక్షంగా ఎదిగినట్లు ఈ రోజు ఉన్నతస్థానాల్లో వున్న ప్రతిఒక్కరు కూడా చిన్ననాడు క్లాస్ రూమ్ దశనుండి కాలేజ్ చదువుల వరకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు మాత్రమే కారణమన్నారు. డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులు, లాయర్లు అందరూ కూడా ఉపాధ్యాయుల బోధనల వల్లనే ఎదిగారని గుర్తు చేశారు. ఉపాధ్యాయ వత్తి హిమ శిఖరం కన్నా ఎత్తయినదని, ప్రపంచ అభివృద్ధిలో వారి పాత్ర గణనీయమైనదన్నారు. ఉపాధ్యాయుల త్యాగనిరతిని ప్రతి దేశం గౌరవిస్తుందని అందుకే చాలా ప్రపంచ దేశాలు తప్పనిసరిగా ఏదో ఒక రోజున ఉపాధ్యాయ దినోత్సవాలు జరుపుకుంటారన్నారు. సర్వేపల్లి రాధాకష్ణన్ జన్మ దినోత్సవం సందర్భంగా భారతదేశం మొత్తంలో జరిగే ఈ ఉపాధ్యాయ దినోత్సవం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాలో ప్రతి ఏటా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. సుమారు 40 ఏండ్ల కింద ప్రారంభించిన ఈ కాలేజ్‌లో లక్షలాది మంది అభ్యర్థులకు వివిధ విశ్వ విద్యాలయాలలో పనిచేస్తున్న ప్రొఫెసర్స్, డాక్టర్లతో పాటుగా కాలేజిలోని ఫ్యాకల్టీ ద్వారా కూడా ఎన్నో విషయాలకు సంబంధించిన శిక్షణ ఇస్తుంద న్నారు. ఈ సమావేశానికి ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధా కష్ణన్ చిత్ర పటానికి ఆయన నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. జగన్ మోహన్ రెడ్డి, కాలేజీ చీఫ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డి.శ్రీధర్ బాబు, కాలేజి చీఫ్ పరిపాలనఅధికారి అమర్ నాథ్ మాట్లాడారు. ఉపాధ్యాయుడు మన చేతులు పట్టుకుని, మన తప్పులను సరిదిద్ది, మనల్ని మంచి పౌరులుగా మార్చే తత్వవేత్త, మార్గదర్శకుడు అంటారన్నారు. ఈ సమావేశంలో ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ కష్ణ ప్రసాద్‌రావు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ చంద్రకళ, విద్యాసాగర్, రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, సాయి కిషోర్, అనితా అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

ఈషు పాన్ షాప్ నిర్వాహకుడిపై దాడికి దిగిన నిందితులు అరెస్ట్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఇటీవల ముషీరాబాద్ నియోజకవర్గం బాగ్‌లింగంపల్లి లోని మూన్ కేఫ్ వద్దగల ఈషు పాన్‌షాప్ నిర్వాహకుడిపై తన బాకీ చెల్లించాలని అడిగినందుకు దాడికి పాల్పడిన నిందితులను చిక్కడపల్లి పోలీస్‌లు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం.. బాగ్‌లింగంపల్లిలోని మూన్ కేఫ్ పక్కన అభిలాష్ అనే వ్యక్తి ఈషు పాన్ షాప్ నిర్వహిస్తున్నాడు. ఈ నెల ఒకటో తేదీన రాత్రి సమయంలో తన టీ మాస్టర్ మహమ్మద్ రఫిక్‌తో కలిసి తన షాప్ లో ఉండగా బాగ్‌లింగంపల్లిలో నివాసం ఉండే జి.నరేష్ అనే రెగ్యులర్ కస్టమర్ పాన్ షాప్ కి వచ్చి డబ్బులు ఇవ్వకుండా సిగరెట్ ప్యాక్ ఇవ్వమని అభిలాష్‌ని అడిగాడు. బదులుగా అతను తనకు చెల్లించాల్సిన రూ.8000ల బాకీని కట్టమని చెప్పటంతో నరేష్ ఇంకోసారి డబ్బులు అడిగితే చంపేస్తానని జులుం ప్రదర్శించి భయభ్రాంతులకు గురి చేయడంతో అభిలాష్ సిగరెట్ ప్యాక్ ఇచ్చాడు. ఇది జరిగిన కొద్దిసేపటి తర్వాత ఈ విషయం మనసులో పెట్టుకొని ఉద్దేశపూర్వకంగా సదరు నరేష్ అతని తమ్ముడైన జి.నవీన్ నాయుడు (చోటు) మరికొంతమంది స్నేహితులతో మద్యం సేవించి మరలా పాన్ షాప్ కి వచ్చి అసభ్యంగా బూతులు తిడుతూ టీ మాస్టర్ గా పనిచేస్తున్న మహమ్మద్ రఫిక్ నెల క్రితం నవీన్ నాయుడు (చోటు) దగ్గర రూ.2000లు అప్పుగా తీసుకొని ఇవ్వట్లేదని సాకుతో చోటు బండరాయిని తీసుకొని రఫిక్ తల పైన కొట్టి పాన్ షాప్ లోపలికి బలవంతంగా ఈడ్చుకెళ్లి చేతులతో ఇష్టం వచ్చినట్లు కొడుతూ తలతో కొడుతుండగా అడ్డుకోబోయిన అభిలాష్ పై కూడా దాడికి పాల్ప డ్డారు. అలాగే షాప్‌లో ఉన్న ఇతర కస్టమర్స్ ని కూడా బెదిరించి కొట్టి పంపించారు. ఈ గొడవలో అభిలాష్ రఫిక్ ఇద్దరికీ గాయాలవడంతో వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి గురు వారం నిందితులను రిమాండ్ కు తరలించారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA
E.A.NO.54 OF 2023
IN
E.P.NO.34 OF 2020

Between:
Mrs.Elizabeth Samuel W/o.Mr. Samuel Vatkey. Aged about 59yrs. Occ: Retired. Employee. R/o.26-87 Chanakyapuri, Safilguda. Malkajgiri, Hyderabad-47
...Petitioner/Decree Holder
And
Mr.Puste Santhosh, S/o P.Narsing Rao Aged about 40 yrs, Occ: Busines, R/o.H.No.1-8-150/3, street No.12, Chikkadpally. Hyd.
...Respondent/Judgement Debtor

To
Mr.Puste Santhosh, S/o P.Narsing Rao aged about 40yrs, Occ: Business, R/o.H.No.1-8-150/3, Street No.12, Chikkadpally, Hyd..

Please take notice that the above E.A.No.54 of 2023 filed by the Petitioner/Decree Holder for sale of attached movable property against you. The above E.A is posted **to 23-09-2024** for your appearance. You are hereby directed to appear either in person or through your pleader with your defence if any, **at 10-30 A.M, on 23-09-2024** before the Hon'ble Court, failing which the petition will be heard and determined ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/s.A.SRINIVASA RAO
K.V.S.S.LAKSHMI & R.TANISHA
ADVOCATES
Plot No. 106, Venkateswara Nagar Colony, Moula Ali, Hyd-500 040.
Cell.No. 98482 88436.
Counsel for the Petitioner /Decree holder

IN THE COURT OF THE CHAIRMAN M.A.C.T. (IST ADDL. DISTRICT JUDGE) AT : NALGONDA.
O.P.NO.377 OF 2021.

Between:
Sannaila Renuka ...Petitioner.
AND
Gyara Srinadh and others.
...Respondents.

To
R5: Syed Majeed Ahamed S/o Syed Maqsood Ahmaed, Aged: Major, Oce: Owner of Car bearing No. AP-28-AJ-1845 R/o H.No. 8-2-676/1/B/42, Sri Ram Banjarahills, Hyderabad.

Take notice that the petitioner had filed the above O.P. for grant of compensation on compensation on account of injuries sustained by her in a motor vehicle accident against you and others. The said case is posted to 23-09-2024 for your appearance.

Hence, you are hereby directed to appear in person or through Advocate before the court on 23-09-2024 at 10-30 A.M., without fail, failing which the matter will be decided against you as per law.

// BY ORDER OF THE COURT //
K.UMAMAHESWER
Advocate,Nalgonda.
Mobile No.9440102110.
Nalgonda,
Dt.05-09-2024.

IN THE COURT OF THE CHIRMAN: M.A.C.T.-II ADJ-CUM-SC/ST COURT AT NALGONDA.
OP.No.41 OF 2024

BETWEEN:-
A.Venkateshwarlu ...PETITIONER
AND
A.Nagesh & others.
....RESPONDENTS

NOTICE TO RESPONDENT NO.2
Sanday Sirisha W/o Laxmaiah, Age. major, Occu: Owner of the Maruthi WangonR Car Bearing No. AP2883422,R/o.Plot.No.124, Hari Hara Puram Colony, Vanasthali puram, Hydrabad.

IN THE COURT OF THE CHIRMAN: M.A.C.T.-II ADJ-CUM-SC/ST COURT AT NALGONDA.
OP.No.58/2024

BETWEEN:-
D.Venkateshwarlu ...PETITIONER
AND
A.Nagesh & others
...RESPONDENTS

NOTICE TO RESPONDENT NO.2
To,
R2-Sanday Sirisha W/o Laxmaiah, Age. major, Occu: Owner of the Maruthi Wangon R Car Bearing No. AP28B3422 R/o. Plot. No. 124, Hari Hara Puram Colony, Vanastha lipuram, Hydrabad.

Take notice That the petitioners filed a motor accident claim petition against you and the case was posted to 13/09/2024 for your appearance. If you fail to appear on the above said date by 10-30 a.m. you will be set exparte and decided the case is in your absence.

// BY ORDER OF THE COURT //

IN THE COURT OF THE II ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT, AT: HYDERABAD
I.A.No.2575 of 2024
In
O.S.No.296 of 2021

Between:
T.VENKAT RAO
...Petitioner/Plaintiff
AND
CHINTALA NAVEEN KUMAR and Another
...Respondents/Defendants

NOTICE

To,
Chirumani Raghava Reddy, S/o.Sri.Chirumani Malla Reddy, Aged about 61yrs, Occ: Business, R/o.H.No.4-6-18/1/E, Vasudeva Reddy Nagar, Attapur, Rajendranagar, R.R.District. T.S.-500 048.
...Respondent/Proposed Defendant No.2

Please take Notice that the above said Petitioner had filed an impleading petition against you on the file of Hon'ble II Addl chief judge court, Civil Court, Hyderabad vide I.A.No 2575/2024 in O.S.No.296/ 2021 and is posted **on 25.09.2024** for your appearance. Please be present in the court on the above said date either in person or through your authorized representative **at 10.30 A.M. on 25.09.2024,** failing which, the Hon'ble Court shall pass appropriate orders placing you exparte.

//BY THE ORDER OF THE COURT//
SRI.B.GOPAL KRISHNA,
K.SANDEEP,
ADVOCATES.
H.No.3-5-167/1/4A, 1st Floor , Narayanaguda,Hyderabad
Cell : 9246888669,9014703889

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: AT SANGAREDDY
I.A.No. 326 OF 2022
In
O.S.No. 51 OF 2022

Between
Smt.Dandu Aparna though GPA holder Harish.
..........Petitioner/Plaintiff.
AND
M/s The Industraial Employees Co-Operative House Building Society Ltd., Bandlaguda, Ramchandrapuram Mandal, Rep. by its president and others.
........Respondents/Defendants.

To,
A.Srinivas Raju, S/o. Anjaneya Raju, Aged: 46 yrs, Occ: Software Engineer, R/o Plot No.15 and 16, UsakantiNilayam, A.G.Colony, Telecom Nagar, GachiBowli, Hyderabad.
(Respondent No.3)

NOTICE

Take notice that the above named Petitioner filed the above interim petition vide I.A.No. 326/2022 in O.S.No.51/2022 on the file of Hon'ble Senior Civil Judge at Sangareddy against you and other respondents and same is stands posted to 12-09-2024 at 10.30 A.M. for your appearance before the said Court either in person or through an advocate failing which the case will be decided on merits.

// BY ORDER OF COURT //
M.ANJAIAH
G.PRABHUDANYAM
Advocates,
Sangareddy

IN THE COURT OF THE HONOURABLE IV ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY
OS NO. 131 OF 2021

BETWEEN:
AlluriKamalamma and another
...Plaintiffs
AND
K. Manikyamma and others
...Defendants

NOTICE

To,
D 33 - M/s RendlasBhrigu Infra Devel-opers, Rep. by its Partner,Rendla Suresh S/o Komuraiah, Ofic at Flat No. 302, Sairam Swarnalatha Estates, Sai Saradhi Nagar, Yellareddyguda, Ameerpet, Hyderabad.
...Defendant No. 33

Take notice that the petitioners/ Plaintiffs filed the above O. S. No. 131 of 2021 for partition and separate possession of the suit schedule properties against the defendants including you and the above case stands posted on 13-09-2024 at 10.30 AM for appearance either you in person or through counsel before the HONOURABLE IV ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY, failing which on that day the matter will be heard Ex-Party and decided accordingly as per law.

// BY ORDER OF THE COURT //
R. VENKATESHAM,
G. PENTAIAH,
Advocates,
Bhanoor Village,
Patancheru Mandal,
Sangareddy District,
Cell: 9948906063

IN THE COURT OF THE CHAIRMAN M.A.C.T. (IST ADDL. DISTRICT JUDGE) AT : NALGONDA.
O.P.NO. 258 OF 2021.

Between:
Kurimilla Sarvaiah and others
...Petitioners.
AND
Gyara Srinadh and others
...Respondents.

To
R5: Syed Majeed Ahamed S/o Syed Maqsood Ahmaed, Aged: Major, Occ: Owner of Car bearing No. AP-28-AJ-1845 R/o H.No. 8-2-676/1/B/42, Sri Ram Banjarahills, Hyderabad.

Take notice that the petitioners had filed the above O.P. for grant of compensation on compensation on account of death of Smt. Kurimilla Naga Jyothi, who died in a motor vehicle accident against you and others. The said case is posted to 23-09-2024 for your appearance.

Hence, you are hereby directed to appear in person or through Advocate before the court on 23-09-2024 at 10-30 A.M., without fail, failing which the matter will be decided against you as per law.

// BY ORDER OF THE COURT //
K.UMAMAHESWER
Advocate,Nalgonda.
Mobile No.9440102110.
Nalgonda,
Dt.05-09-2024.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: AT SANGAREDDY
OS.No. 51 OF 2022

Between
Smt.Dandu Aparna though GPA holder Harish.
..........Plaintiff.
AND
M/s The Industraial Employees Co-Operative House Building Society Ltd., Bandlaguda, Ramchandrapuram Mandal, Rep. by its president and others.
........Defendants.

To,
A.Srinivas Raju, S/o. Anjaneya Raju, Aged: 46 yrs, Occ: Software Engineer, R/o Plot No.15 and 16, UsakantiNilayam, A.G.Colony, Telecom Nagar, GachiBowli, Hyderabad.
(Defendant No.3)

NOTICE

Take notice that the above named Plaintiff filed the Suit vide O.S.No.51/2022 for declaration of title to declare the Registered Cancellation Deed and Sale Deed as null & void and perpetual injunction on the file of Hon'ble Senior Civil Judge at Sangareddy against you and other defendants and same is stands posted to 12-09-2024 at 10.30 A.M. for your appearance before the said Court either in person or through an advocate failing which the case will be decided on merits.

// BY ORDER OF COURT //
M.ANJAIAH
G.PRABHUDANYAM
Advocates,
Sangareddy

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT MEDCHAL.
O.S. No. 610 of 2024

Between:-
1. D. Uday Bhaskar, S/o, Late D. Ayyappa Sastry, others
....Plaintiffs
AND
The Mandal Revenue Officer Quthbullapur Mandal, Medchal Dist and others
..... Defendants.

NOTICE

To
To whom so ever it may concern.

The general public is hereby informed that the above named plaintiffs filed the above suit for declaration of legal heirs of Late Duvvoori Annapurna, W/o Late D. Ayyappa Shastry, expired on 25-10-2016, and the suit is posted to 14-10-2024 for appearance of objectors. If anybody any objection in the above case make it convenient to appear before the above Hon'ble court at 10.30AM on 14-10-2024, either in person or through an Advocate duly instructed by you. If you fail to appear before the Hon'ble court on 14-10-2024, the matter will be decided on merits in your absence.

//BY ORDER OF THE COURT//
G. NAGABHUSHANA REDDY
Advocate
'Sree Nilayam',
H.No.16-2-738/7A, Fern Hills,
Asmangadh, Behind TV Tower,
Malakpet, Hyderabad–500036.
Cell No.9948993499.

CHANGE OF NAME

I, **SHARMILA**, (AADHAAR No: 7269 6338 8669) W/o **VIGNESWARAN R P**, aged 40 Years, do hereby solemnly declare and affirm as under: My name is recorded in VOTER CARD as SHARMILA VIGNESWARAN No: NVR2517779), and PAN CARD, as SHARMILA S, and my Name in Aadhaar No: (2666 2742 8632) recorded as **SHARMILA**, which is correct and in herein goes under the name, That **SHARMILA S and SHARMILA and SHARMILA VIGNESWARAN** belongs to one and the same person.

CHANGE OF NAME

I, **VIGNESWARAN R P**, (AADHAAR No: 5110 1321 3181) S/o PARAMATHAYALAN, aged 42 Years, do hereby solemnly declare and affirm as under: My name is recorded in CENTRAL BANK OF INDIA, as **VIGNESWARAN RENGASANY PARAMATHAYALAN** A/C No: 5268626899, and my Name Aadhaar No: (5110 1321 3181) recorded as VIGNESWARAN R P, which is correct and in herein goes under the name as **VIGNESWARAN RP and VIGNESWARAN RENGASANY PARAMATHAYALAN** belongs to one all the same person.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
E.P.No. 613 OF 2023
IN
O.S.No.14OF 2013

BETWEEN:-
Donthi Reddy Karunakar Reddy
...D.Hr
AND
Kattanguri Ravi
...J.Dr

To,
Kattanguri Ravi, S/o.Isthari, Age. 48yrs, Occ. Business, R/o Medi World Medical Shop, Opp:Sushma Theatre, Vanasthalipuram, R.R.District.

You are hereby informed that the D.Hr.. had filed the above EP., in the above suit against you seeking for the relief of Sale of Immovable Property. The notices/summons were also sent to you to the above said address several times in the above E.P., from the above said Hon'ble Court, but they could not be served on you. Hence, you are hereby informed that the above E.P., is stood posted **to 10.09.2024** for your appearance either personally or through your counsel and as such you are hereby intimated to appear before the above said court **at 10.30a.m., on 10.09.2024**, without fail. If you don't attend the case on that date, the said E.P., will be decided in your absence. Hence this Notice.

//By order of the Court//
GAJJALA VENKATA REDDY
ADVOCATE
Plot No.80/B, Road No.3,
GREEN HILLS Colony, Kothapet,
Hyd-500102, Mobile: 9989286688

IN THE COURT OF THE HONOURABLE IV ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY
IA NO. 911 OF 2021
IN
OS NO. 131 OF 2021

BETWEEN:
AlluriKamalamma and another
...petitioners/ Plaintiffs
AND
K. Manikyamma and others
...Respondents/ Defendants

NOTICE

To,
D 33 - M/s RendlasBhrigu Infra Developers, Rep. by its Partner, Rendla Suresh S/o Komuraiah, Ofic at Flat No. 302, Sairam Swarnalatha Estates, Sai Saradhi Nagar, Yellareddyguda, Ameerpet, Hyderabad.
... Defendant No. 33

Take notice that the petitioners/ Plaintiffs filed the above O. S. No. 131 of 2021 for partition and separate possession of the suit schedule properties against the defendants including you and the above case stands posted on 13-09-2024 at 10.30 AM for appearance either you in person or through counsel before the HONOURABLE IV ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY, failing which on that day the matter will be heard Ex-Party and decided accordingly as per law.

// BY ORDER OF THE COURT //
R. VENKATESHAM,
G. PENTAIAH,
Advocates,
Bhanoor Village, Patancheru Mandal, Sangareddy District,
Cell: 9948906063

IN THE COURT OF THE XTH JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD.
O.S. No. 3825 of 2024

Between:-
M. Sudhir Kumar,
S/o, Late M. Krishna, and another
....Plaintiffs
AND
The Mandal Revenue Officer Musheerabad Mandal, Hyderabad and others
..... Defendants.

NOTICE

To,
To whom so ever it may concern.

The general public is hereby informed that the above named plaintiffs filed the above suit for declaration of legal heirs of Late M. Sulochana, W/o. Late M. Krishna, expired on 03-04-2024, and the suit is posted to 09-09-2024 for appearance of objectors. If anybody any objection in the above case make it convenient to appear before the above Hon'ble court at 10.30AM on 09-09-2024, either in person or through an Advocate duly instructed by you. If you fail to appear before the Hon'ble court on 09-09-2024, the matter will be decided on merits in your absence.

//BY ORDER OF THE COURT//
G. NAGABHUSHANA REDDY
Advocate
'Sree Nilayam',
H.No.16-2-738/7A, Fern Hills,
Asmangadh, Behind TV Tower,
Malakpet, Hyderabad–500036.
Cell No.9948993499.

నోటీసు
మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, బాపట్ల జిల్లా, అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA.No. 274/2023
IN
O.S.No. 9 / 2011

Between:
కాకాని పిచరంగారావు .... పిటీషనర్/ వాది
VS
గుమ్మళ్ల రామయ్య మరియు 13 మంది
- రెస్పాండెంట్లు / (ప్రతివాదులు 1 To 3)
ప్రపోజ్ డ్ రెస్పాండెంట్లు 4 To 11 / సప్లమెంటల్ డిఫెండెంట్స్ 12 To 14

To,
R13. పిసరపాటి వెంకట పద్మావతి W/o వెంకటాచారి R/o ప్లాట్ నెంబరు-50, రోడ్ నెంబరు 2, చిత్రసీమ కాలనీ, యం.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర మన్సూరాబాద్, కె.వి. రంగారెడ్డి జిల్లా హైదరాబాద్. T.S.

పై నెంబరు పిటీషనులో / పిటీషనరు మరియు వాది మిమ్ములను పై నెంబరు దావాలో సప్లమెంటల్ డిఫెండెంట్ నంబర్ 13 గా చేర్చమని కోరుచూ Order I Rule 10 మరియు Sec 151 సి.పి.సి ప్రకారం పై కోర్టులో దాఖలు చేసిన పిటీషనులో మీకు కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈపత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయవలసినదిగా కోర్టు వారి ఉత్తర్వులు. ఉత్తర్వయున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అక్షేపణలు ఉన్న మొదల తేది 30-9-2024 ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ వకీలుద్వారాగానీ హాజరై అక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలకముగా మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
సట్టు
పి.రమేష్,
అడ్వకేట్, అద్దంకి, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్
సెల్ 9948788290

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT GODAVARIKHANI
O.S.NO. 123 OF 2020

Between :
Aligem Ramesh,
...Plaintiff
AND
Kampe Arun Kumar & another,
...Defendants

SUMMONS THROUGH PAPER PUBLICATION

To.
Kampe Arun Kumar S/o. Late Devappa, Age: 45 years, R/o. H.No.1 -8-3/16, Suryanagar Colony, Chikkadapalli, Hyderabad.

That the above plaintiff by name Aligem Ramesh has filed a suit against all of you and another person by name Chinna Srinivas Goud for recovery of money before the Hon'ble Pri. Junior Civil Judge, Godavarikhani and the same is posted on **13-9-2024** for your appearance.

Therefore take notice and appear before the above court personally or through a pleader duly instructed on the same day along with your reply and concerned documents which you are relying. In default of your appearance, on the day before mentioned, the suit will be heard and determined in your absence.

Hence the notice.
//By the order of the court//
Sd/-
CH SAILAJA
ADVOCATE, GODAVARIKHANI.
Cell: 9989904242

PROCLAMATION OF SALE OF IMMOVABLE PROPERTY U/O 21 R 66 OF CIVIL PROCEDURE CODE
IN THE COURT OF THE HON'BLE XIX Sr. CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD
I.A.No.77 OF 2019
IN
O.S.No. 505 OF 2011

Between:
1.Smt.C.Durgabai, W/o: Late C.Hanumantha Rao aged about: 61 yrs, Occ: House Wife,
2.Smt.C.Shailaja W/o P. RajKumar Reddy aged about: 39 yrs, Occ: House wife,
3.Smt.C.Sarika W/o V.Rakesh aged about: 34yrs, Occ: House wife. All R/o: Plot.no: 126, R.L. Nagar, Rampally Medchal-Malkajgiri District--501301,
...Petitioners/DecrHolders/Plaintiffs
AND
1.Smt.C.Shankuntala W/o Late C.Mallaiah aged about: 86 yrs, Occ: Housewife,
2.C.Gouri Shankar S/o Late C.Mallaiah, aged about: 61yrs, Occ: Railway Employee, Both R/o H.No.12-8-206/5, Plot No.133, Mettuguda, Secunderabad-500020
3.C.Nageshwar Rao S/o Mallaiah aged about: 55yrs, Occ: Business, R/o: 29-85, New Vidya Colony, Neredmet R.K. Puram Post, Hyderabad-56
...Respondents/JudgmentDebtors /Defadents

Whereas the Hon'ble Court has passed orders in above IA No. 77/2019 in OS No. 505/2011, dated 28.08.2024, directing to publish notice for Proclamation of Sale with respect to Immovable Suit Schedule Property bearing No.12-8-206/5, in Plot No.133, covered by Survey No.755 admeasuring 160 sq.yards, situated at Mettuguda, Secunderabad, bounded by:
North: Neighbor's House
South: H.No.12-8-206/6
East :22' Wide Road
West : H.No. 12-8-206/10

The Sub Registrar Market Value of the above Suit Schedule Property (a) Land Value @ 26,700/- per sq. yard x 160 sq.yards =Rs.42,72,000/- (b) Cost of Structure, Ground Plus Three Floors =Rs. 37,40,000/- Total Sub Registrar Market Value as per Valuation Certificate =Rs80,12,000/- dated 12.07.2023, issued by SRO Marred pally General Market Value of Above Suit schedule Property is Rs.1,50,00,000/-
The Sale will be by Public Auction, on **30-09-2024** and the General Public are invited to bid either personally or duly bid through authorized agents, including the above Judgment Debtors/Respondents/ Defendants. And the successful bidder shall have to deposit 25% of the sale consideration on the same day into the Hon'ble Court

//By the order of the Hon'ble Court //
N.Madan Mohan Murthy,
Advocate
Plot no:396, Defence Colony,
Sainikpuri Post
Secunderbad:500094
Mobile no:9849174462

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శుక్రవారం | సెప్టెంబర్ 06,2024 | www.navatelangana.com



భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో.. యావత్ నగరంలో గణేష్ మండపాలను నిర్వహిస్తున్న సందర్భంగా.. ప్రజాప్రతినిధులందరికీ ఆహ్వాన పత్రాలను పంపాలన్న సూచన మేరకు.. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ పి.బుచ్చి రెడ్డి, కో కన్వీనర్ ఎం. మణిభూషణ్ ఆధ్వర్యంలో... స్థానిక శాసనసభ్యులు అరికెపూడి గాంధీకి, వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రోజాదేవికి, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌కి, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్‌లకు ఆహ్వాన పత్రాలు కమిటీ సభ్యులు వి.కేశవరావు, సిహెచ్. వీరయ్య చారి , డివిజన్ కన్వీనర్లు నర్సింగ్ రావు, టప్ప రఘు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వదేశ, స్వధర్మం, స్వసంస్కృతిని సంరక్షించుకుందాం అనే సంకల్పంతో, రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిమజ్జనంలో భక్తిశ్రద్ధలతో పాల్గొనాలన్నారు. పండుగ వాతావరణాన్ని నిర్మాణం చేస్తూ, సమాజాన్ని సంఘటితం చేసేందుకు ప్రతి ఒక్కరూ పాల్పడుతూ, వారికి కావలసిన తోడ్పాటు అందిస్తారని ఆశిస్తూ సాదరంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

బస్తీలలో ఉచితంగా మందులు పంపిణీ చేయాలి



- **సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ**

నవతెలంగాణ-బాలానగర్

బస్తీలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయాలి అని సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ పరిధిలోని మండల ముఖ్య నాయకుల సమావేశం బాలానగర్ సీపీఐ పార్టీ శ్రీశ్రీ నగర్ కార్యాలయంలోని గురువారం శాఖ కార్యదర్శి కె. మనోచారి అధ్యక్షతన సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ మేరకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా గత వారం రోజుల నుంచి అల్పపీడనం వల్ల రానున్న రోజులలో అధిక వర్షపాతం పడుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తోంది. కనుక ప్రజలు, కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే వర్షాల వల్ల డివిజన్ పరిధిలోని బస్తీలలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్య బృందాలను ఏర్పాటు చేసి ఉచిత వైద్య శిబిరాలలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. మలేరియా, డెంగీ, వైరల్ జ్వరాలు ప్రభలకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, మున్సిపల్, వైద్యాధికారులు ప్రజాప్రతినిధులు సంచార ఆస్పత్రును ఏర్పాటు చేయాలని అధికారులను కృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శిలు అల్లాపూర్ కార్యదర్శి ఎండీ ఇక్బాల్, ఇంద్రానగర్ శాఖ కార్యదర్శి దావీద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్, ఐటీ, ఫార్మారంగాలకు నగరం కేంద్ర బిందువుగా తయారుకాబోతుంది..



- **టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

నవతెలంగాణ-బాలానగర్

రాష్ట్రంలో విద్యా కమిషన్‌పై పిల్లల భవిష్యత్తులో సమూల మార్పులు చేయడం అభినందనీయమన టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పది సంవత్సరాలలో తెలంగాణలో విద్యా వ్యవస్థను కేసీఆర్ భ్రష్టు పట్టించారని, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అంటూ కేసీఆర్ అబద్ధపు వాగ్దానాలు చేశాడనన్నారు. విద్యా వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి సమూల మార్పు చేస్తూ విద్యా కమిషన్ వేస్తున్నారని, పిల్లల భవిషత్తు మంచిగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి కేజీ నుండి పీజీ దాకా సంస్కరణలు తెస్తున్నారన్నారు. ఇప్పటి వరకు పదకొండు వేల ఉపాధ్యాయ ఉద్యోగ నోటిఫికేషన్ వేశారని, 38 వేల ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు కల్పించారన్నారు. అంతే కాకుండా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ఐటీఐలను టాటా సహకారం తీసుకుని రూ.2500 కోట్లతో ఐటీసీలుగా మార్చి భవిష్యత్ తరాలకు, విద్యార్థులకు మంచి భవిష్యత్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ఎడ్యుకేషనల్, స్పోర్ట్స్, ఐటీ, ఫార్మా వంటి రంగాలకు కేంద్ర బిందువుగా తయారుకాబోతుందని, హైదరాబాద్ నగరాన్ని సాంకేతిక, పారిశ్రామిక నగరంగా అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఇప్పటివరకు జంట నగరాలతో పాటు సైబరాబాద్ లు ఉండేవి ఐదేళ్లలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రపంచంలో సుందరమైన నగరంగా రూపుదిద్దుకోబోతుందని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టాలని రేవంత్ రెడ్డి ఫోర్త్ సిటీని ఏర్పాటు చేస్తున్నారని అన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

- **టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టి.కోటిరెడ్డి**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో గౌరవప్రదమైనదని, విద్యార్థుల భవిష్యత్‌ను అన్ని రంగాలలో తీర్చిదిద్దే గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టి కోటిరెడ్డి అన్నారు. భారతరత్న , మాజీ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ,136వ పుట్టినరోజుని పురస్కరించుకొని టీవీఆర్ గ్రూప్ ఉపాధ్యాయులతో బచ్పన్ ఒలంపియాడ్ చింతల్ స్కూల్ వేదికగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టి.కోటి రెడ్డి ఆధ్వర్యంలో కరస్పాండెంట్ టి.అరుణ కుమారి అధ్యక్షతన ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు జరిగాయి. ఉపాధ్యాయులందరినీ సన్మానించి అభినందించారు. 25 సం॥ పాఠశాలలో పనిచేసి వెళ్లిన ఉపాధ్యాయులందరిని పిలిచి సన్మానించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల చూపే శ్రద్ధను, బోధించే విద్యా విధానాన్ని అభినందిస్తూ... కాలంతో పాటు పరిగెడుతూ.. కష్ట ప్రయాసలు కూర్చి విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని మరొకసారి "గురుపూజోత్సవ" సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో "బచ్పన్ ప్లే స్కూల్ సూరారం ,"బచ్పన్ ఒలంపియాడ్ చింతల్", సత్యవాణి



విద్యా నికేతన్ ఎస్ ఆర్ నాయక్ నగర్, టీవీఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ పాఠశాలల ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అకాడమిక్ డైరెక్టర్ సురా రవిచంద్ర రెడ్డి , శ్రీమతి దీప్తి రెడ్డి , మేనేజింగ్ డైరెక్టర్ టి .వంశీకృష్ణ రెడ్డి పాల్గొని ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

లీ ఫార్మా లిమిటెడ్ కంపెనీలో జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కాజిపల్లి పారిశ్రామిక వాడలోని " లీ ఫార్మా లిమిటెడ్ " కంపెనీలో గురువారం నూతనంగా జెండావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ వైస్ చైర్మన్ రంగారెడ్డి జిల్లా ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాష్, రాంబాబు, భరత్ గౌడ్ మరియు పెద్ద ఎత్తున కార్మికులు, కార్మిక నాయకులు సాయన్న గౌడ్ పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం గేట్ దగ్గర కార్మికుల ఉద్దేశించి.... కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత, ముద్దాపురం మదన్ గౌడ్ మాట్లాడుతూ... కార్మికులకు ఏ ఆపద వచ్చిన, ఎల్లవేళలా 24 గంటలు అందుబాటులో ఉండడానికి ఒక ఆఫీస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆఫీసులో మీరు ఎనీ టైం కార్మికులు రావచ్చు, కార్మికులకు ఎక్కడ అన్యాయం జరిగిన మా యూనియన్ తరపున, ఆఫీస్ తరపున మీకు పోరాటం చేసి న్యాయం చేస్తానని కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని అన్నారు. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ లోకల్గా అన్ని విధాల కార్మికులను ఆదుకుంటామని మీకు కంపెనీ సమస్యలు కాకుండా ఇతర సమస్యలు ఏమున్న మేమందరం కూడా అన్నతో తోడుండి మీకు అన్ని విధాల అండగా ఉంటామని కార్మికులకు ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని మేనేజ్‌మెంట్ ఇబ్బందులకు గురి చేస్తే పెద్ద ఎత్తున మేము అందరం కలిసి మదనన్నకు సపోర్ట్ గా మేము అందరం కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కూడా సిద్ధమవుతామని హెచ్చరించారు. భరత్



గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ...మా యూనియన్ ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉంటుందని కార్మికులకు ఆపద వచ్చినా నిలబడతామని భరత్ గౌడ్ విన్నవించారు. సుభాష్ మాట్లాడుతూ కార్మికులకు ఎటువంటి అన్యాయం జరిగినా ముందుండి పోరాడుతామని విన్నవించడం జరిగింది. కార్మిక యూనియన్ జనరల్ సెక్రెటరీ అశోక్ మాట్లాడుతూ.. మీ అందరి సహకారంతోని కార్మికులకు మేలు జరుగుతుందని మేనేజ్‌మెంట్ వారు కూడా ముందుకు వచ్చి ఆ సమస్యలు పరిష్కరించాలని అశోక్ జనరల్ సెక్రెటరీ తెలియపరిచారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

నాచారం డివిజన్‌కు చెందిన 50 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం లబ్దిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్టు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్దిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల తహసీల్దార్ వాణి రెడ్డి, గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శుక్రవారం | సెప్టెంబర్ 06,2024 | www.navatelangana.com

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

నవతెలంగాణ-కాప్రా



మల్లాపూర్ వీఎస్ఆర్ గార్డెన్స్‌లో ఉప్పల్ మండలానికి చెందిన 443 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకం చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం పేదింటి ఆడపడుచుల పెండ్లీలకు ఎంతో ఉపయోగపడుతున్నదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా తులం బంగారం కూడా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మార్వో వాణి రెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో సునీల్, కార్పొరేటర్లు శాంతి శైజెన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి, బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, రజిత పరమేశ్వర్ రెడ్డి, కక్కిరేణి చేతన హరీష్ రావు, బండారు శ్రీవాణి వెంకట్ రావు, లబ్దిదారులు, స్థానిక నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకోవాలి



- సిద్ధార్థ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.విఘ్నేష్
- ఘనంగా సిద్ధార్థ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

నవతెలంగాణ-నేరేడ్ మెట్

విద్యార్థిని, విద్యార్థులు సర్వేపల్లి రాధాకష్ణను ఆదర్శంగా తీసుకొని భావిభారత పౌరులుగా ఎదగాలని సిద్ధార్థ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి విఘ్నేష్ అన్నారు. మల్కాజిగిరిలోని సిద్ధార్థ కాన్వెంట్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు పాటలు పాడటం, సాంస్కతిక నత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

న్యూ స్టైల్ జోన్ సెలూన్ ప్రారంభం



నవతెలంగాణ- మేడ్చల్

యువత తమ సొంత వ్యాపారాల వైపు మొగ్గు చూపాలని బీఆర్‌టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ అన్నారు.గురువారం మేడ్చల్ పట్టణంలోని కెఎల్ఆర్ వెంచర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ స్టైల్ జోన్ హెయిర్ కటింగ్ షాప్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరో వస్తారు తమకు ఉద్యోగాలు ఇస్తారని.. యువత వేచి చూస్తూ సమయం వధా చేయకుండా తమ సొంత వ్యాపారాల వైపు దష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా న్యూ స్టైల్ జోన్ హెయిర్ కటింగ్ షాప్ యజమాని బి.దేవేంద్రకు శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులను ఆకట్టుకునేలా వివిధ రకాల కటింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ వ్వాలు వెంకట్, రాజేష్, వాసుదేవరాజు తదితరులు ఉన్నారు.



రాజీవ్ నగర్‌లో నెలకొన్న సమస్యలపై నాచారం కార్పొరేటర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా డ్రయినేజీ, సిమెంటు రోడ్డు పూర్తిగా అధ్వానంగా ఉన్నాయని కావున కొత్త డ్రయినేజీ, సిమెంటు రోడ్లు వేయాలని స్థానికులు కోరడంతో తొందరలోనే డ్రయినేజీలు, సిమెంట్ రోడ్లు వేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. అప్పటివరకు డ్రయినేజీ మెయింటెనెన్స్ చేసే విధంగా సిబ్బందికి చెప్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంపత్ సుబ్రహ్మణ్య శర్మ, దయానంద గౌడ్, మురళీకష్ణ, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

మేడ్చల్ జాతీయ రహదారికి మరమ్మతులు చేపట్టాలి

- ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బందుల్లో ప్రయాణికులు
- రోడ్డుపై ఏర్పడ్డ గుంతలతో మనుషుల ప్రాణాలు సైతం పోతున్న వైనం



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ జాతీయ రహదారి 44విస్తీర్ణ పనుల్లో భాగంగా మేడ్చల్ నుంచి చెక్‌పోస్ట్ వెళ్లే దారిలో రోడ్డు పూర్తిగా గుంతలమాయమై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం కావడంతో రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరిగి మనుషులు చనిపోతున్నారని పలువురు పట్టణవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వీడి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలువురు పట్టణవాసులు కోరుతున్నారు. అదేవిధంగా వాహనదారులకు ట్రాఫిక్ తిప్పలు తప్పడం లేదు. జాతీయ రహదారి 44పై జరుగుతున్న ఫ్లైఓవర్ పనుల కారణంగా మేడ్చల్ నుంచి చెక్ పోస్ట్ వెళ్లాలంటే సుమారు అరగంటకు పైగా సమయం పడుతుంది. రోడ్డుపై విపరీతంగా గుంతలు ఏర్పడడంతో ట్రాఫిక్ జామ్ అవుతుందని వాహనదారులు లబోదిబోమంటున్నారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనుల వల్ల గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యంగా నిర్వహించడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు మండిపడుతున్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన



నవతెలంగాణ-నేరేడ్ మెట్

మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ లో జరుగుతున్న బాక్స్ డ్రెన్ కు ఆర్‌సీసీ పైప్ లైన్ 600 ఎంఎండయా పైప్ లైన్ కనెక్షన్ పనులను గురువారం కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్యా ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, వాజిద్ రూప్పిని, లక్ష్మణ్ పండు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడి పూజిద్దాం



నవతెలంగాణ-కీసర

మట్టి వినాయకుడి పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం అని దమ్మాయిగూడా మున్సిపల్ 12 వ వార్డు కౌన్సిలర్ పాండల అనురాధ యాదగిరి గౌడ్ అన్నారు. గురువారం దమ్మాయిగూడా మున్సిపాలిటీలోని పద్మశాలి టౌన్ షిప్ ,భవాని ఋషి కాలనీ మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు రసాయనల తో చేసిన వినాయక ప్రతిమలు కాకుండా మట్టి వినాయకులను మాత్రమే పూజించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను ప్రదర్శించి పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. పర్యావరణాన్ని కాపాడాలన్న సదుద్దేశంతో జీహెచ్ఎంసీ మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం బీసీ కులాల ఐక్యవేదిక సభ్యులకు విగ్రహాలను కార్పొరేటర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శుక్రవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ కమ్యూనిటీ పార్కులో ఉదయం 10 గంటలకు, దీన్ దయాల్ నగర్, వినాయక నగర్ చౌరస్తాలలో ఉదయం 11:30 గంటలకు మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

బాక్స్ డ్రైన్ పనులను పరిశీలన

నవతెలంగాణ-నేరేడ్ మెట్



నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ స్వర్ణాంధ్ర కాలని వద్ద జరుగుతున్న రూ.41 కోట్ల ఎస్.ఎన్.డి. పి ప్రాజెక్టు బాక్స్ డ్రైన్ పనులను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు క్రాసింగ్ కారణంగా పనులు ఆలస్యంగా అవుతున్నాయని, ఈ నెలాఖరులోగా బాక్స్ డ్రైన్ పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌డీపీ డీఈ వేధకుమారి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, జీకే హనుమంత రావు, మేకల రాము యాదవ్, శ్యాం, డిల్లి పరమేశ్, శరణా గిరి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శుక్రవారం | సెప్టెంబర్ 06,2024 | www.navatelangana.com



బౌరంపేట గ్రామ ప్రధాన రహదారి అద్వాన్నంగా మారడంతో సుమారు రూ. 2 లక్ష్యల సొంత ఖర్చులతో తాత్కాలిక మరమ్మత్తులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట పిఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, విష్ణువర్దన్ రెడ్డి, భీం రెడ్డి, సీహెచ్, మహిపల్ రెడ్డి, ఈ.సత్యనారాయణ రెడ్డి, డప్పు కృష్ణ, పి.రాజు, సిహెచ్ జీవన్ రెడ్డి,ఎన్. సహదేవ్, బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్

ఉపాధ్యాయులని సన్మానించిన కార్పొరేటర్



నవతెలంగాణ-దుండిగల్

ఉపాధ్యాయులని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ తెలిపారు. గురువారం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిది బాచుపల్లిలో ప్రభుత్వ ప్రైమరీ, జిల్లా పరిషత్ హై స్కూల్స్‌లో అలాగే రాజీవ్ గాంధీ నగర్, సాయి నగర్, ఇందిరా నగర్ కాలనీ స్కూల్స్‌లో విధులు నిర్వహిస్తున్న 80 మంది టీచర్స్‌కి టీచర్స్ డే సందర్భంగా మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే బాచుపల్లిలో పనిచేస్తున్న విద్యా వాలంటీర్స్, అంగన్వాడీ టీచర్లుని కూడా ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం గత 10 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల కళాకారులతో ప్రజలకు అవగాహనా



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో గురువారం తెలంగాణ సాంస్కృతిక సారథి మేడ్చల్ డిస్ట్రిక్ట్ కళాకారులు డీపీఆర్ఓ కార్యాలయం వారు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఏ విధంగా నడుచుకోవాలి, అలాగే గవర్నమెంట్ 6 గ్యారంటీలపై అవగాహనను పాటలు, మాటలు రూపంలో అవగాహన చేసినారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని కాలనీలో వెళ్లి అవగాహన చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి మేడ్చల్ డిస్ట్రిక్ట్ కళాకారులు, బాలు టీం మేడ్చల్ డిస్ట్రిక్ట్ టీం సభ్యులు టీం లీడర్ బాలు, శాంతి, శోభ, రేణుక, సృజన్, కిషోర్, నరేష్ , మున్సిపల్ మేనేజర్ ఎస్ సునంద, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



నిజాంపేట్‌లోని వివిధ డివిజన్‌ల నుంచి ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని గురువారం ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు. రానున్న వినాయక చవితి సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరుకాగలరని ఆహ్వానించారు.
నవతెలంగాణ-దుండిగల్

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపే అక్షరశిల్పులు ఉపాధ్యాయులు





- శ్రీ ఎస్.పి.ఆర్ గ్లోబల్ పాఠశాల చైర్మెన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి
- పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులను సన్మార్గంలో నడిపిస్తూ,వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపే అక్షరశిల్పులు ఉపాధ్యాయులేనని శ్రీ ఎస్పిఆర్ గ్లోబల్ పాఠశాల చైర్మెన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకుని గాజులరామారం డివిజన్ పరిధి, చిత్తరమ్మదేవి నగర్‌లోని పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు,విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సందడి చేశారు.ముందుగా పాఠశాల ప్రయాణంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా, మొదటి ఉపరాష్ట్రపతిగా పనిచేశారని1888 సెప్టెంబర్ 5 న తమిళనాడు రాష్ట్రంలో ఆయన జన్మించారని ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహనీయుడని విద్యార్థులకు సూచించారు. సమాజంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని విద్యార్థులను భావి భారత పౌరులుగా చేర్చిదిద్దే గొప్ప మార్గ దర్శకులన్నారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయినిలు మాట్లాడుతూ గురువు పాఠాలు చెప్పడమే కాదని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదగాలనే జీవనశైలిని చెప్పే మహానుభావులన్నారు. మాతృదేవోభవ, పితృదేవోభవ,ఆచార్యదేవోభవ అంటూ మనకు గొప్ప సంస్కార వంతమైన నడవడికను నేర్పే గురువుల పాత్ర జీవితంలో మరువలేనిద అన్నారు .అమ్మానాన్నలు కనపడే దేవుళ్ళని,గురువు అంతకంటే మిన్న అని పలువురు విద్యార్థులు భావోద్వేగంతో చెప్పుతూ గురువు ప్రాధాన్యతను వివరించారు.గురువు సలహా సూచనలు, తల్లిదండ్రుల ప్రోత్సాహం లేనిదే ఏ రంగంలోనూ రాణించలేమన్నారు. పాఠశాల డైరెక్టర్ సొంటిరెడ్డి చైతన్య పున్నారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను,గురువులను,పెద్దవాళ్ళను గౌరవించాలని అప్పుడే వారి ఆశీర్వాదంతో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఆమె తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలతో పాటు ఉపాధ్యాయుల వలే పాఠ్యాంశాలు బోధిస్తూ అందరినీ ఆకట్టు కున్నారు. అనంతరం ఆటపాటలతో ఎంతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పిల్లల్లో ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి పెంచాలి



- చైర్మెన్,ప్రిన్సిపల్ గడ్డమీది బాలరాజు
- సంస్కృతి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థుల్లో ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి పెంపొందించాలని సంస్కృతి పాఠశాల చైర్మెన్, ప్రిన్సిపల్ గడ్డమీది బాలరాజు గౌడ్ అన్నారు. గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి రాజీవ్ గృహకల్పలోని సంస్కృతి పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యాబుద్ధులు నేర్పించారు.స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించి ఉపాధ్యాయ వృత్తిలోని విలువలను విద్యార్థులకు తెలియజేశారు. ముందుగా ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర గొప్పదని నేటి కాలంలో తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఉన్నత స్థానాల్లో చూడాలని ఆశించడం సంతోషకరమన్నారు.కానీ సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత కలిగిన ఉపాధ్యాయ వృత్తిలోకి వెళ్లేందుకు నేటి యువత చైతన్యవంతులు కాకపోవడం విచారకరమన్నారు.ఐటీలు, సాఫ్ట్వేర్లు, ఇంజనీరింగ్, మెడికల్ ఇలా అన్ని రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్టుగానే ఉపాధ్యాయ రంగానికి కూడ ప్రాధాన్యత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు పాఠశాల స్థాయిలోనే బీజం పడాలన్న సదుద్దేశంతోనే ప్రతి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.తద్వారా పిల్లల్లో చిన్నతనం నుంచే ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆకర్షణ కలిగించేలా చేసిన వారమవుతామన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను విద్యార్థులు గౌరవంగా సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



10

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్

శుక్రవారం | సెప్టెంబర్ 06,2024 | www.navatelangana.com



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీ సాయి బాలాజీ ఎనక్లేవ్ అసోసియేషన్- మల్లంపేట్, గణేష్ ఉత్సవ కమిటీ-జర్నలిస్ట్ కాలనీ, సాయి అనురాగ్ కాలనీ సేవ సమితి- బాచుపల్లి వాసులు గణేష్ మహోత్సవం సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గురువారం కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 18 డివిజన్ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబెర్ సి హెచ్ జీతయ్య ముదిరాజ్, రాంచందర్ నాయక్ , పలువురు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

అధ్వాన్నంగా ఆల్విన్ కాలని అంతర్గత రోడ్లు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని, ఆల్విన్ కాలని అంతర్గత రోడ్లు పూర్తిగా అధ్వాన్నంగా మారి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ డ్రయినేజీ పైప్ లైన్ వేయడానికి రోడ్డు తవ్వేసి రోడ్డు వేయకపోవడంతో, పూర్తిగా గుంతల మయం కావడంతో పాటు వర్షాల కారణంగా బురద పేరుకుపోయి, వాహన దారులు, పాద చారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జలకన్య పార్క్ సమీపంలోని రోడ్డు నంబర్లు 2/10 మరియు 2/11 తో పాటు మరికొన్ని గల్లీల్లో, గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు డ్రయినేజీ లైన్ వెయ్యడం కోసం రోడ్డు తవ్వడం జరిగిందని...డ్రయినేజీ పనులు సైతం పూర్తై కొన్ని నెలలు గడుస్తున్నప్పటికి, సంబంధిత అధికారులు, సీసీ రోడ్ల నిర్మాణం పనులు పూర్తిగా మరిచిపోయి... స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇక నైనా సంబంధిత జీహెచ్ఎంపీ అధికారులు సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళ దొంగల ముఠా అరెస్ట్

- **వివరాలు వెల్లడించిన ఏసీపీ హనుమంతరావు**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



బంగారం దుకాణాలే టార్గెట్‌గా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న మహిళా దొంగల ముఠా గుట్టును జగద్గిరిగుట్ట పోలీసులు,సీసీఎస్ బృందం రట్టు చేశారు. వారిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. ఈ మేరకు గురువారం సాయంత్రం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాలనగర్ జోన్ ఏసీపీ హనుమంతరావు, సిఐ.కే.క్రాంతి కుమార్, డిఐ.అంజయ్యలతో కలిసి వివరాలు వెల్లడించారు. బాలానగర్ జోన్‌లోని జగద్గిరిగుట్ట పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా టీమ్‌లుగా ఏర్పడి అటెన్షన్ డైవర్షన్ అఫెండర్‌ను అరికట్టేందుకు సవాల్‌గా తీసుకున్నారు.గురువారం దాదాపు 12 గంటల సమయంలో సేల్స్‌మెన్‌ల దృష్టిని మరల్చి, ఆభరణాల దుకాణాల్లో దొంగతనాలకు పాల్పడిన నలుగురు నిందితులను ముగ్గురు మహిళలు, ఒక పురుషుడిని అదుపులోకి తీసుకున్నారు. నేరం జరిగిన ప్రదేశంలో సీసీటీవీ పుటేజీలను పరిశీలించారు. నిందితులు ఖమ్మం జిల్లా, మధిర రాయపట్నానికి చెందిన బొజ్జగాని దీనమ్మ, బొజ్జగాని నాగేంద్రమ్మ,వెంకట రావమ్మ, బాలసాని అశోక్ లు మొత్తం వీరిపై (05) కేసులు గుర్తించబడ్డాయని వీటిలో (03) జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగాయన్నారు. నిందితులు షిఫ్ట్ డిజైర్ కారులో పలు ప్రాంతాల్లో రెక్కి నిర్వహించి చోరీలకు పక్కాగా పన్నాగం వేసుకుంటారని తెలిపారు. నలుగురు మహిళలు, ఇద్దరు పురుషులతో నిందితులు ఓ బృందాన్ని ఏర్పాటు చేసుకుంటారు. వీరంతా ఆభరణాల షాప్ ముందు వాహనంలో వచ్చి అక్కడి నుంచి ఇద్దరు - ఇద్దరు మహిళలుగా విడిపోయి ఒక చోటికి చేరుకుని నగల షాపులకు కస్టమర్‌గా నడుచుకుంటూ వెళ్లి అక్కడ ఉన్న బంగారు వస్తువులను చూసి సేల్స్ మేన్ దృష్టిని మరుస్తూ చోరీలకు పాల్పడుతుంటారని తెలిపారు. పక్కా సమాచారం అందుకున్న జగద్గిరిగుట్ట,సిసిఎస్ పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుండి కారును స్వాధీనం చేసుకున్నారు.కాగా వీరందరూ గతంలో పలు దొంగతనాల కేసుల్లో పాత నేరస్తులేనని రాష్ట్రంలోని పలు పట్టణ ప్రాంతాల తోపాటు సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమీషనరేట్ పరిధిలోని పలు పోలీసు స్టేషన్ల పరుదుల్లో చోరీలకు పాల్పడుతున్నారని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో పోలీసులు వ్యవహరించిన తీరును ఏసీపి ప్రశంసించారు. మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీసు సిబ్బంది, సీసీఎస్ పోలీసులు పాల్గొన్నారు.

రాజీవ గృహకల్పలో అభివృద్ధికి నోచుకోని రోడ్డు

నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ గృహకల్ప అభివృద్ధికి నోచుకోని రోడ్డు... దాదాపు గత 17 సంవత్సరాలు కాలనీ ఏర్పడి ఎక్కడ ఏసిన గొంగడి అక్కడనే అన్న చందంగా తయారయింది. సీపీఐ(ఎం) రాజీవ్ గృహ కల్ప శాఖ కార్యదర్శి నాగనిగళ్లలబాల పీర్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుచూ రాజీవ్ గృహ కల్పలోని రోడ్డు వర్షం వస్తే చాలు గుంతల రోడ్లలో నీళ్లు నిల్వ ఉండి దోమలు ఇటీవల అధికమైనయని వీటి వల్ల ప్రజలకు జ్వరాలు మలేరియా డెంగ్యూ వచ్చే ప్రమాదం ఉన్నదని తెలిపారు. మున్సిపల్ అధికారులు వెంటనే నీరు నిలిచిన దగ్గర బీజింగ్ పౌడర్ చల్లాలి నవ్య బేకరీ దగ్గర గతంలో ట్రాక్టర్ పెట్టేవాళ్ళు ప్రజలు చెత్త టాక్టర్లు వేస్తుండేవారు కొంతమంది చెత్త ను కింద పడేస్తున్నారు. మున్సిపల్ అధికారులు వర్షాకాలం జాగ్రత్త పాటించి.. చెత్త దగ్గర బీజింగ్ పౌడర్ చెల్లించాలి రోడ్లు అద్వానంగా ఉన్నాయి. వెంటనే మున్సిపల్ అధికారులు కార్పొరేటర్లు 31 వ డివిజన్ 32 వ డివిజన్ 33 వ డివిజన్ కార్పొరేటర్ రోడ్లు బాగు చేయాలని సిపిఎం రాజీవ్ గృహకల్ప శాఖ కార్యదర్శి నాగనిగళ్ళల బాలపీరు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను చైతన్యం చేసి మున్సిపల్ కార్యాలయాన్ని కార్పొరేటర్ ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.

గ్రామ పంచాయతీలుగా కొనసాగించాలి..

- **మాజీ వార్డు సభ్యుడు ముక్క మహేందర్**

నవతెలంగాణ-కీసర

కీసర మండలంలో ఔటర్ లోపల బయట ఉన్న గ్రామాలను యథావిధిగా గ్రామ పంచాయతీలుగా కొనసాగించాలని కోరుతూ మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కార్యాలయంలో రాంపల్లి దాయరా గ్రామ మాజీ వార్డ్ సభ్యుడు ముక్క మహేందర్ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించగా మెజారిటీ ప్రజలు గ్రామ పంచాయతీలుగా కొనసాగించాలని తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. రాంపల్లి దాయరా గ్రామంలో సర్పంచ్ పదవి ఎస్సీ రిజర్వేషన్ ఉన్నందున కొందరు వ్యక్తులు స్వార్థంతో గ్రామాన్ని మున్సిపాలిటీ చేసేందుకు అధికారులతో కలిసి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గ్రామ పంచాయతీలు యథావిధిగా కొనసాగించాలని ఇటీవల కీసర మండల కేంద్రంలో అఖిల పక్షం నేతలతో కలిసి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసన తెలుపడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాంపల్లి దాయరా ప్రజలు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-హైదరాబాద్ డెస్క్



ప్రశాంతమైన వాతావరణం లో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఎంపీడీఓ మమతభాయి అన్నారు. గురువారం వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం శామీర్ పేట పెద్ద చెరువు వద్ద వివిధ శాఖల అధికారులు గణేష్ నిమజ్జనం కోసం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తుంకుంట కమిషనర్ వెంకట గోపాల్, ఎంపీడీఓ మమత భాయి, మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ, ట్రాఫిక్ సీఐ, శామీర్ పేట ఎస్ హెచ్ ఓ శ్రీనాథ్, ఇరిగేషన్ ఏఈ ప్రశాంత్, మత్స్య శాఖ అధికారులు, ఫైర్ స్టేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు, అటవీశాఖ అధికారులు, విద్యుత్తు శాఖ అధికారులు, కట్టమైసమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా యూనివర్సిటీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కోఠి తెలంగాణ మహిళా యూనివర్సిటీలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా యూనివర్శిటీ మహిళా కళాశాలలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి వీసి ప్రొఫెసర్ విజ్జులత, స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ సరస్వతమ్మ, అసోసియేట్ ప్రొఫెసర్ అకాడమీక్ డైరెక్టర్ డాక్టర్ లోకపావని, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు..

- హెచ్‌ఎస్, కేర్ టేకర్ లేక పిల్లలు అనారోగ్యం
- పంపించాలంటేనే జంకుతున్నా తల్లిదండ్రులు..
- తల్లిదండ్రుల సంఘం ప్రధాన కార్యదర్శి నోముల జంగయ్య..



నవతెలంగాణ-ధూల్‌పేట్

గురుకులాలలో విద్యార్థుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని పలకనామ తల్లిదండ్రుల సంఘం(పీపీఎల్) ప్రధాన కార్యదర్శి నోముల జంగయ్య అన్నారు. గురుకులాలు విద్యార్థుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కారు నిరుపేద పిల్లల చదువుకు దూరం చేయడానికి ఎన్నో ఎత్తుగడ లేస్తున్నారన్నారు. హాస్టల్‌లో ఉన్నటువంటి ప్యాకల్టీ సంబంధించిన హెచ్‌ఎస్, కేర్ టేకర్ లేకపోవడం మూలంగా పిల్లలు జ్వరాలతో అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. పిల్లల గురించి ఆలో చించే వారే కరువయ్యారని, పిల్లలను చూచే నాథుడే లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న అన్ని గురుకులాలు ఇదే పరిస్థితి ఉందని ఆరోపించారు. దీంతో గురుకులాకు పిల్లల ని పంపించాలంటేనే తల్లిదండ్రులు భయ పడుతున్నారన్నారు. ఒకప్పుడు గురుకులాలంటే పోటుపడి ఎగ్జామ్ రాయించేవారని, ప్రస్తుతం గురుకుల హాస్టల్ వైపు చూడాలంటేనే వారికి భయం పుట్టుకొస్తుందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ సర్కారు పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని నాయనమైన విద్యతో పాటు పౌష్టికారమైన ఆహారం పిల్లలకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పోచారం మున్సిపల్ చైర్మెన్ కొండల్‌రెడ్డిని అరెస్టు చేయాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజుగూడ గాయత్రీ గుడి పక్కన ఎఫ్‌ఎల్లో ఉన్న మిరాలకుంట చెరువును కబ్జాకు గురి చేసిన పోచారం మున్సిపల్ చైర్మన్ వి. కొండల్‌రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు ఎస్.శేఖర్‌ను వెంటనే అరెస్టు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని పోచారం మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ బాలగౌనీ వెంకటేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బాగ్‌లింగం పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ బతుకమ్మ ఘాట్ పేరుతో సుమారు వెయ్యి నుంచి రెండు వేల గజాల వరకు చెరువులో మట్టినింపి చెరువు ఆనవాలు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పక్క చుట్టు భారీ నిర్మాణాలు చేపట్టి మిగిలి ఉన్న మిరాల కుంట మాయమవుతున్నా ప్రభుత్వ అధికారులు పట్టనట్లుగా వ్యవహరించారని విమర్శించారు. మిరాల కుంట చెరువు కింద ఆ గ్రామ ప్రజల పంట పొలం మూడు ఎకరాల 30 గుంటలు ఉండగా అందులో 30 గుంటలను మట్టితో మూసి వేయగా చెరువు కింద ఉన్న రెండు ఎకరాల పంట పొలం కూడా మునిగిపోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పలుమార్లు మట్టి తీయాలని నోటీసులు ఇచ్చినప్పటికి స్పందించలేదని ఈ విషయంపై గతంలో తాను జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయ డం జరిగిందన్నారు. గత రెండు రోజుల క్రితం నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, హైడ్రా కమీషనర్ రంగనాథకు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. అయితే ఇరిగేషన్ ఏఈ పరమేష్ కబ్జాకు గురైన విషయంపై పోచారం కారిడార్ పిఎస్‌లో ఫిర్యాదు చేయగా కేసు మాత్రమే నమోదు చేశారని వెంటనే వారిద్దరిని అరెస్టు చేసి తగిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు.

'పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ కృషి చేయాలి'

- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతుల పంపిణీ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ కృషి చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు హరీష్ బాలా సూచించారు. హెచ్ఎండీఏ సహకారంతో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం హిమాయత్ నగర్‌లోని ఎన్. సత్యనారాయణరెడ్డి భవన్ ఎదుట మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించమని పూర్వీకులు చెబితే నేడు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, సీసం లాంటి ప్రమాదకరంగా చేసిన విగ్రహాలను నీటికుంటలో వేసి కలుషితం చేయడం ద్వారా తీవ్ర నష్టం జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో మట్టి విగ్రహాలను పూజించడమనే సంస్కృతి పెరిగిన ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. సహజ సిద్ధంగా తయారయ్యే మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని కోరారు. సుమారు 600కు పైగా మట్టి వినాయక ప్రతిమలను పంచినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు షబ్బీర్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ కి మట్టి గణపతినీ అందజేసిన ఏ ఎంహెచ్ఓ డాక్టర్ హేమలత జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అంగన్వాడి టీచర్లకు ఘనంగా సన్మానించారు.

నవతెలంగాణ-ముషీరాబాద్

గురువులకు సన్మానం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సుల్తాన్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఈ సంఘం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సుదర్శన్ మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఉపాధ్యాయులు జ్ఞాన వెలుగును పంచే కొవ్వొత్తులు లాంటివారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానాచార్యులు జి. వెంకటరెడ్డి ప్రసంగిస్తూ.. గత పాతిక సంవత్సరాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో తాను ఉన్న ప్రస్తుత విద్యార్థులు సన్మానం చేస్తారే గాని పూర్వ విద్యార్థులు గుర్తుపెట్టుకుని పాఠశాలకు వచ్చి సన్మానం చేసి తమ ఆనాటి ఆచార్యులకు సన్మానం జరిపినట్లు సంబర పడడం నాకు ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ఉపాధ్యాయులు ఎస్.మాధురి, బి పద్మజ, ఎం బాలచందర్, సుష్మ, శ్రీదేవి, కే. మహేష్, స్వర్ణలత, శ్యామల గారాలకు సన్మానం చేయడం జరిగింది. ఇందులో పూర్వ విద్యార్థులు ఎం సేతుపతి కే. సుబ్బారావు,మందుముల విజయ్ గారలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అంకిత, కుషఖు, జి. సాయి తేజ నృత్యాలను ప్రదర్శించారు.

'హెబ్రోన్ చర్చి సంఘటనపై సీబీఐతో విచారణ జరిపించాలి'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

గోల్కొండ క్రాస్ రోడ్ లోని హెబ్రోన్ చర్చిలో జరిగిన సంఘటనపై న్యాయ విచారణ, సీబీఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని ఆల్ ఇండియా దళిత, క్రైస్తవ సంఘాల సమాఖ్య జాతీయ కార్యదర్శి జెరూషలేం మత్తయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని డిమాండ్ చేశారు. గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిషప్ ముల్కల భాస్కర్‌తో కలిసి మత్తయ్య మాట్లాడుతూ హెబ్రోన్ చర్చిపై జరిగిన కుట్రకు ప్రధాన కారకుడైన మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నాయకులు ధర్పల్లి రాజేశ్వర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ నుండి ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ వివాదంపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించి స్థానిక పోలీస్ అధికారులు, కడప గుండాలతో గత నెల ఆగస్టు 31వ తేదీ అర్థరాత్రి హెబ్రోన్ చర్చి సొసైటీ ఇంఛార్జీ రాగి వీరాచారి, నలుగురు పాస్టర్లపై దాడికి పాల్పడి జైల్‌లో పెట్టించారని ఆరోపించారు.జైల్ లో ఉన్న ఆ నలుగురిని బేషర తుగా విడుదల చేయాలని కోరారు. ఈ సంఘటనకు బాధ్యులైన చిక్కడపల్లి పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. చర్చి సొసైటీకి అనుకూలంగా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీలు జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరారు.

'బడి దొంగకు ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు ఎలా ప్రకటిస్తారు'

- ప్రభుత్వ ప్రాథమిక స్కూల్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు బూర శ్రీనివాస్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఉపాధ్యాయ విధుల్లోకి రాకుండా ఉన్న ఒక బడి దొంగ ఉపాధ్యాయు డికి రాష్ట్ర ప్రభుత్వం ఎలా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును ప్రకటిస్తుం దని ఆసిఫ్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక స్కూల్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యా యులు బూర శ్రీనివాస్ ప్రశ్నించారు. గురువారం హైదర్ గూడలోని ఎస్ఎస్ఎస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బూర శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని విద్యా అర్హతలు కలిగి ఉన్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం చేస్తే ప్రజలు, ఉపాధ్యా యులు, విద్యార్థులు సంతోషిస్తారని, కానీ ఏ అర్హత లేని ఉపాధ్యాయ విధుల్లోకి రానీ వి.డి.సత్యనారాయణ రెడ్డికి ఎలా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం చేస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హైదరాబాద్ డీఈఓ సహకారంతో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక కమిటీ, మారేడుపల్లి, అడ్డగుట్టలో గల ప్రభుత్వ హైస్కూల్ లో పని చేస్తున్న వి.డి.సత్యనారాయణ రెడ్డికి ఈ ఏడాది హైదరాబాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేశారని గుర్తు చేశారు. సత్యనారాయణ రెడ్డి ఏనాడు స్కూల్ కు రాలేదని, అతనిపై అనేక ఆరోపణలు ఉన్నాయని, చిట్టీల వ్యాపారం చేస్తూ ఓల్డ్ ఏజ్ హోంను కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. సత్యనారాయణ రెడ్డిని ఎంపిక చేసిన కమిటీపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించి, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే ఆయన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ విషయంపై రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు తాము ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రఘు సమ్మయ్య గౌడ్ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

నవతెలంగాణ-అంబర్‌పేట

గణేష్ ఉత్సవాలకు ప్రజలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పకడ్బందీగా అన్ని ఏర్పాటు చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి బీజేపీ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమాల ఆనంద్ గౌడ్ అన్నారు. అంబర్‌పేట డివిజన్ బీజేపీ అధ్యక్షులు నాగభూషణం చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలు పూజలు నిమజ్జనం కార్యక్రమం వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమన్వయం చేసుకుంటూ ఉండాలనే పిలుపునిచ్చారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

గుర్తుతెలియని మృతి దేహాన్ని స్వాధీనం చేసుకున్నామని అబిడ్స్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుమన్ తెలిపారు. గురువారం నిజాం కళాశాల గేట్ నెంబర్ 2 వద్ద గుర్తుతెలియని శవం ఉన్నట్లు సమాచారం వచ్చిందని వెంటనే అక్కడికి చేరుకొని శవాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా మార్చరీకి తరలించామని తెలిపారు. మృతుని సంబంధికులు ఎవరైనా ఉంటే 8712660114 నెంబర్ సంప్రదించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | సెప్టెంబర్ 06, 2024 | www.navatelangana.com

ఓయూ రిజిస్ట్రార్‌కు ఘనంగా సత్కారం



నవతెలంగాణ-ఓయూ

గురుపూజోత్సవం సందర్భంగా ఓయు రిజిస్ట్రార్ ప్రో.పప్పుల. లక్ష్మినారాయణను గురువారం ఆయన కార్యాలయంలో ఉస్మానియా యూని వర్సిటీ భోదనేతర సంఘాల నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బియ్యాన్ని జ్ఞానేశ్వర్ , నాగరాజ రావు, విజయ్ కుమార్, అక్బర్ బేగ్, రాకేష్, అశోక్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరం



- **బేగంపేట టీటీఐ ఏసీపీ జి. శంకర్ రాజు**

నవతెలంగాణ-ఓయూ

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏసీపీ జి శంకర్ రాజు అన్నారు. హైదరాబాద్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డి, ట్రాఫిక్ అడిషనల్ సి.పి విశ్వ ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం తార్నాకలోని ఇరిసెట్ ఉద్యోగులకు రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ "మద్యం మత్తులో వాహనం నడిపే ఓ వ్యక్తి బాధ్యతారాహిత్యానికి పాల్పడడంతో అనేక మంది రోడ్డుపై ప్రాణాలు కోల్పోతారు. భారతదేశంలో రోడ్డు ప్రమాదాలపై రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ తాజా నివేదిక ప్రకారం, మద్యం సేవించి వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలకు మూడవ ప్రధాన కారణం, మొదటిది అతివేగం , లేన్ క్రమశిక్షణా రాహిత్యం, డ్రంక్ అండ్ డ్రైవింగ్ సంబంధిత రోడ్డు ప్రమాదాలలో మరణించిన వ్యక్తులు మొత్తం రోడ్డు మరణాలలో 3.5 శాతం వాటా కలిగి ఉన్నారు. గత ఏడాదితో పోలిస్తే మరణాల సంఖ్య పెరిగింది. మరణాల పెరుగుదల ప్రభుత్వ మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయవలసిన అవసరాన్ని నొక్కి చెబుతుంది. 2023లో హైదరాబాద్‌లో మాత్రమే మొత్తం 37,866 డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదయ్యాయి, ఇందులో 556 లైసెన్సులు రద్దు చేయడం జరిగింది. 3782 మంది జైలుకు వెళ్లారు. 2019 మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 185 ప్రకారం, భారతదేశంలో మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం చట్టవిరుద్ధం మరియు శిక్షార్హమైనది. బ్రీత్ ఎనలైజర్ పరీక్షలో డ్రైవింగ్ చేసే వ్యక్తి యొక్క 100 ఎంఎల్ రక్తంలో 35 ఎంజీ కంటే ఎక్కువ ఆల్కహాల్ కనుగొంటే లేదా వారు వాహనంపై నియంత్రణ సాధించలేనటువంటి డ్రగ్స్ ప్రభావంలో ఉన్నట్లు గుర్తించినట్టయితే అది శిక్షార్హమైన నేరం. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరం. రోడ్డు మీద ఆదమరచి డ్రైవింగ్ చేస్తే ప్రాణాలకు ప్రమాదం. వాహనాలకు బీమా తప్పనిసరిగా చేయించాలి. ఈ సంవత్సరం సుమారు 15,500 మంది తాగి వాహనం నడిపిన వారికి, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో బేగంపేట టీటీఐ నందు కౌన్సిలింగ్ ఇచ్చాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది ఇరిసెట్ ఉద్యోగులు, డైరెక్టర్ జనరల్ శవాద కుమార్ శ్రీవాస్తవ , అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజశేఖర్, హీరో మోటోకార్ప్ ప్రయివేటు లిమిటెడ్ సేఫ్టీ మేనేజర్ సాదిక్ సాగర్ , అబ్దుల్ మాజిద్ హెచ్‌జీ అధికారి టీటీఐ బేగంపేట పాల్గొన్నారు.

విద్య నేర్పిన గురువులను మరవద్దు



- **మాజీ బోర్డ్ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్**

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ బోయిన్ పల్లి బాపూజీ నగర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులతో కలిసి సర్వే పల్లి రాధాకష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ.. ఒక్క రోజు విద్యార్థులకు ఉపాధ్యాయులుగా అయ్యే అవకాశం వస్తుందని గుర్తు చేస్తూ, ఉపాధ్యాయులుగా పాల్గొన్న విద్యార్థుల కు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయు లను శాలువా తో సత్కరించారు. సమున్నత జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, దేశానికి జ్ఞాన సంపన్నులైన, అంకితభావం కలిగిన యువతను అందించేందుకు పాఠశాల, కళాశాల దశల నుంచే ఉపాధ్యాయులు కషి చేస్తారన్నారు. జీవితంలో మనం ఏ స్థాయిలో ఉన్నా గురువులను మరవకూడదన్నారు.కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ఆశీర్వాదం,పద్మావతి, సరితా రాణి,శోభా రాణి,హరనాథ్,అనిత లు పాల్గొన్నారు.

చిలకలగూడలో టీచర్స్ డే

నవతెలంగాణ-ఓయూ

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చిలకలగూడలో విద్యార్థులు స్వయం పాలనలో ఉపాధ్యాయులుగా చేశారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులుగా చేసిన విద్యార్థులు వారి అనుభవాన్ని వివరించారు. సభ ప్రారంభానికి ముందు ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులుగా చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



తెలంగాణ లెక్చరర్స్ ఫోరం సమావేశం..



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సమావేశం గురువారం ఓయూలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు పి. మురళి మనోహర్, డాక్టర్ యు సిద్దేశ్వర్, సమన్వయకర్త పి నాగయ్య యావత్తు తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యాపకులు వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇటు యాజమాన్యం వైపు నుంచి కానీ,ప్రభుత్వం వైపు నుండి కానీ, కనీస ప్రోత్సాహం లేకున్నారన్నారు. ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన నిస్వార్థ సేవకులు అధ్యాపకులని కొనియాడారు. ప్రభుత్వ అధ్యాపకులను మాత్రమే సన్మానిస్తున్న ప్రభు త్వం.. ప్రయివేటు ఉపాధ్యాయులను, అధ్యాపకులను భాగస్వామ్యం చేయాలని టీఎల్ఎఫ్ తరఫున ఎన్నోసార్లు ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన సీనియర్ ఆధ్యాపకులను టీఎల్ఎఫ్ తరఫున గత దశాబ్ద కాలంగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సన్మానిస్తున్నామని, ఈ సంవత్సరానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైందని చెప్పారు. అధ్యాపక మిత్రులు యాఖీూ777ఏస్రమ్ఖఅశ్రీ.ఔషీఎ లేదా గూగుల్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, త్వరలో హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకుల సన్మాన కార్యక్రమం ఉంటుందని, స్థలం, తేదీని త్వరలో ప్రకటిస్తామని,అధ్యాపకుల ఆత్మగౌరవాన్ని పెంపొందించే సంస్థ టిఎల్ఎఫ్ అని అధ్యాపకులు అందరూ కలిసి రావలసిందిగా కోరారు.

జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మారావు

నవతెలంగాణ-ఓయూ



వ్యాయామం ద్వారానే ఆరోగ్య వికాసం అని ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అన్నారు. వ్యాయామం ద్వారా వ్యక్తిగత ఆరోగ్యం కాపాడుకోవచ్చునని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు వ్యాయామాన్ని అలవరచుకోవాలని సికింద్రాబాద్ తెలిపారు. వారాసిగూడ లో కొత్తగా ఏర్పాటైన 'హల్క్ జిమ్' ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం సరసమైన ధరలకే జిమ్ లను నిర్వహించడం ద్వారా లాభాపేక్ష రహిత కార్యకలాపాలను నిర్వహించాలని సూచించారు. కార్పొరేటర్ సామల హేమ, నిర్వాహకుడు కిషోర్, నాయకులు పాల్గొన్నారు.

గణేష్ మండపాల ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ - జూబ్లీహిల్స్ .

యూసుఫ్‌గూడా బోరబండ డివిజన్‌లో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాలను, యూసఫ్ గూడా సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ జికిర సుల్తానా, టౌన్ ప్లానింగ్ ఏసీపీ కష్ణవేణి ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజకుమార్, ఎస్సార్ నగర్ లా అండ్ ఆర్డర్ ఏసీపీ వెంకటరమణ , బోరబండ ఇన్‌స్పెక్టర్ శేఖర్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, అన్ని శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. మండపాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, మండపాల నిర్వాహకులను, అధికారులను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఆదేశాలు జారీ చేశార. నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకునేందుకు నిమజ్జనం పూర్తి అయ్యేవరకు ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని ఆదేశించారు.

ఎంబీఏ విభాగంలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-ఓయూ



ఓయూ డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ వారి ఆధ్వర్యంలో విభాగం సెమినార్ హాల్‌లో ఘనంగా టీచర్స్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో విభాగం పీజీ ,పీహెచ్డీ విద్యార్థులు ఘనంగా ప్రొఫెసర్లను సత్కారించారు. కార్యక్రమంలో ఎంబీఏ హెడ్ ప్రో.డి.శ్రీరాములు, హెడ్ ప్రో.వై.జహంగీర్ టీచర్స్ డే ఉద్దేశ్యాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. విభాగం ఆచార్యులు స్మిత సాంబ్రాణి, వెంకటయ్య, సుధ, విద్యా సాగర్ రావు, సమున్నత తో పాటుగా విద్యార్థులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో కళాయాత్ర నృత్యాలు

- మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కోసం ప్రదర్శనలు

నవతెలంగాణ-కంటోన్మెంట్



మాదకద్రవ్యాలు నిర్మూలించేందుకు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కళాయాత్ర గురువారం తిరుమలగిరి ప్రభుత్వ పాఠశాలలో ప్రదర్శనలు ఇచ్చింది. డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం సమాజాన్ని మేలుకొలుపుదాం. అనే అంశంపై కళాకారులు నత్యాలు చేస్తూ ప్రదేశంలో ఇచ్చారు. విద్యార్థులను చైతన్య పరిచేందుకు నాట్యాలు ప్రదర్శించారు.

13

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

శుక్రవారం | సెప్టెంబర్ 06, 2024 | www.navatelangana.com

రౌడీషీటర్ల ప్రవర్తన
వారి కుటుంబాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది



- నార్త్ జోన్ డీసీపీ సాధన రష్మి పెరుమాళ్....

నవతెలంగాణ-బేగంపేట్

రౌడీలు, రౌడీషీటర్ల అంటేనే సమాజంలో ఒక చిన్న చూపు ఉంటుందని, ఇది వారి కుటుంబాలపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నార్త్‌జోన్ డీసీపీ సాధన రష్మి పెరుమాళ్ అన్నారు. సమాజంలోమంచి పేరు సంపాదించేందుకు, మీ కుటుంబాలకు గౌరవం దక్కేలా ప్రవర్తన మార్చుకోవాలని ఆమె రౌడీషీటర్లను సూచించారు. సికింద్రాబాద్ నార్త్‌జోన్ కార్యాలయంలో గురువారం నార్త్‌జోన్ పరిధిలోని రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు చెడు వ్యసనాలతో చెడుమార్గంలో వెళ్లినమీరంతా ఇకనైనా ప్రవర్తనలో మార్చుకుని మంచి వ్యక్తులుగా, సమాజం మెచ్చేలా తయారు కావాలన్నారు. దీని వల్ల సమాజంలో మీతో పాటు మీ కుటుంబాలకు కూడా మంచి గౌరవం దక్కుతుందన్నారు.ప్రతి రోజు మీ కార్యకలాపాలు, పూర్వాపరాలను పోలీసులు నిశితంగా పరిశీస్తున్నారని , మీ ప్రవర్తనను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని చెప్పారు. ప్రవర్తన మార్చుకుని అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే మంచి ప్రవర్తనను కొనసాగించే వారిపై పెట్టిన రౌడీ షీట్‌లను సమీక్షించి రౌడీషీట్ ఎత్తేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో నార్త్‌జోన్ అడిషనల్ డీసీపీ పగడాల అశోక్, వివిధ డివిజన్ల ఏసీపీలు, ఎస్హెచ్ఓలు,107 మంది రౌడీషీటర్లు పాల్గొన్నారు.

సీఎంకు ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ - బంజారాహిల్స్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానిక ఎమ్మెల్యే, ఖైరతాబాద్ గణేష్ కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యుడు జూబ్లీహిల్స్ లోని ఆయన నివా సంలో కలిసి ఖైరతాబాద్ మహాగణపతి మొదటి పూజకు రావాలని ఆహ్వాన పత్రికను పండితులతో కలిసి అందజేశారు. అంతకుముందు ప్రగతి భవన్‌లో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కూ హైదరాబాద్ నగర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లో బంజారాహిల్స్ లోని మంత్రుల నివాసంలో వెళ్లి మొదటిరోజు మహా గణపతి పూజకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నవతెలంగాణ-కల్చరల్



విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించలంటే ఉపాధ్యాయులే కీలక పాత్ర పోషించాలని బిర్లా ఓపెన్ మైండ్స్ ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి కృష్ణన్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఓపెన్ మైండ్స్ ప్రీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థి శ్రీకృత్ ని, ప్రిన్సిపాల్ మాధవి కృష్ణన్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

కష్ట సమయంలో అండగా ఉండటం మా బాధ్యత



- ప్రభుత్వానికి సహకారం అందిస్తాం : టీఎన్జీవోస్
- జేపీసీ నిర్ణయాన్ని స్వాగతించిన మూడు జిల్లా నాయకులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో ఇటీవల వచ్చిన వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన ప్రజానీకాన్ని ఆదుకోవడానికి తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస రావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్ డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్) తదితరులు ప్రభుత్వ ఉద్యోగుల ఒక రోజు మూల వేతనాన్ని సీఎం సహాయ నిధికి అందజేయాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని హైదరాబాద్ జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రవి ప్రకాష్ అన్నారు. టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్) అధ్యక్షతన గురువారం జిల్లా కార్యాలయంలో వారు మీడియం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఇబ్బందులలో ఉన్నప్పుడు అండగా నిలవడం ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యత అని, ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యలకు తాము పూర్తిగా సహకరిస్తామన్నారు. సామాజిక సేవ చేయడంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎల్లప్పుడూ ముందుటారన్నారు. డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఉపాధ్యాయ, నాల్గవ తరగతి, పెన్షనర్ల సంఘం నేతలను సంప్రదించి తర్వాత ఒక రోజు మూల వేతనాన్ని ఇవ్వాలని జేఏసీలోని 205 సంఘాలు ఏకగ్రీవంగా తీర్మానం చేశాయని తెలిపారు. ఈ నిర్ణయాన్ని తీసుకున్న వెంటనే మహబూబాబాద్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రిని కలిసి సమ్మతి పత్రం అందచేయగా.. వారు సంతోషం వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. ప్రజలకు ఆపద వచ్చినప్పుడు అండగా నిలవడం తమ ప్రాథమిక బాధ్యత అని తెలిపారు. రాష్ట్రంలో రెండు జేఏసీలు ఉండడం సబబు కాదని, అందరం కలిసి ఐక్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటుపడాలని డాక్టర్ ముజీబ్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, కోశాధికారి జె. బాలరాజ్, సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, శ్రీధర్, కృష్ణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూ బయో కెమిస్ట్రీ లో టీచర్స్ డే

నవతెలంగాణ-ఓయూ



ఓయూలో సైన్స్ కళాశాల బయో కెమిస్ట్రీ విభాగంలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా టీచర్లు హెడ్ ప్రొఫెసర్ భానూరి మంజుల , బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్‌లు ప్రొఫెసర్ కరుణ రూపల, డా.రాజు పాడియా, డా. శిబి శేఖర్ రాయ్, డా కరుణాకర్ రావు, డా. ఎర్రం నాగేంద్రంలను పీజీ విద్యార్థులు శాలువాలతో సన్మానించారు. అనంతరం హెడ్ ప్రో. మంజుల భానూరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఒక టీచర్ ఉంటారని, ఒక టీచర్ నిత్య విద్యార్థి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

గణానాత్వం సంపుటి ఆవిష్కరణ

నవతెలంగాణ-కల్చరల్



శ్రీ త్యాగరాయ గానసభ లోని గుండవరలు హనుమంతరావు కళా వేదిక పై ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త పురాణపండ శ్రీనివాస్ సహకారంతో రూపొందించిన గణానాత్వం సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది. అతిథిగ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వర రావు హాజరై సంపుటి ఆవిష్కరించి ప్రసంగించారు వినాయక చతుర్ధి కి సంబంధించిన విశేషాలు స్తోత్రాలు సంపుటిలో ఉన్నాయని తెలిపారు. ఉపయుక్త సంపుటి అన్నారు. అధ్యాత్మిక వక్త డాక్టర్ అనంత లక్ష్మి వినాయక చతుర్ధి ప్రాధాన్యత తెలుపుతూ సంప్రదాయం పాటించాలి అన్నారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో జి గీతా దేవి, అపర్ణ, బి ఉష పాల్గొన్నారు

టీజీఎస్ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా సి.వినోద్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



బంజారాహిల్స్ రోడ్ నెంబరు 10, ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్స్ కాలనీ,ఐఏఎస్,ఐపీఎస్ అధికారుల నివాసం ఉండే ప్రధాన రహదారి పక్కన... బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వెనుక పడిపోయే పరిస్థితిల్లో ఉన్న చెట్టును గురువారం హైడ్రా ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు.



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఘనంగా టీచర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో
తాటి అన్నారం కేశవరెడ్డి హై స్కూల్లో నిర్వహించిన టీచర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



నాగోల్ అజయ్ నగర్ కాలనీలోని శ్రీ కృష్ణ వేణి టాలెంట్ హై స్కూల్లో టీచర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపాల్ ప్రేమానంద చారి, విద్యార్థులు, ఉపాధ్యాయ బందం తదితరులు..

నవతెలంగాణ-సిటీబ్యూరో
పెద్ద అంబర్‌పేట్ సత్యం టెక్నో స్కూల్లో నిర్వహించిన టీచర్స్ డే వేడుకల్లో ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ అరవింద్, విద్యార్థులు తదితరులు..





నవతెలంగాణ - హస్తినాపురం
హస్తినాపురం డివిజన్ పరిధిలోని వేద పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్టు పాఠశాల కరస్పాం డెంట్ సంకల్ప్ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి విద్యావిధానాలకు అనుగుణంగా తమ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడమే తమ వేద స్కూల్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దీప, అధ్యాపకులు సురేష్, కృష్ణ, ప్రియాంకతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సునీత



నవతెలంగాణ-హయత్‌నగర్
సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు స్థానిక హయత్ నగర్ మండల్‌లోని లిటిల్ స్టార్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీత ఎంపికయ్యారు. రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సశాంక్, రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు చేతుల మీదుగా సునీత అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ స్టార్ స్కూల్ హయత్ నగర్ పాఠశాల కరస్పాండెంట్ రాజీవ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అనాజ్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటి.. ఉపాధ్యాయులు పవన కుమారి, లావణ్య, వెంకటేష్ గౌడ్, జంగయ్యలను సన్మానిస్తున్న విద్యార్థులు...





వర్షపు నీటి నిల్వలు ఉండకుండా చూడాలి: కార్పొరేటర్



నవతెలంగాణ-హయత్‌నగర్
లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వలు ఉండకుండా చూడాలని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా హయత్‌నగర్ డివిజన్ పరిధిలో పలు కాలనీల్లోని లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వర్షపు నీటి నిల్వలను గురువారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు డివిజన్‌లోని ఆర్టీసీ మజ్దూర్ కాలనీలో రాత్రి కురిసిన భారీ వర్షానికి వర్షపు నీరు నాలాపైన ఉన్నటువంటి రోడ్డు పైన నిల్వడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథ పాలక అవార్డు గ్రహీత దుర్గాప్రసాద్

నవతెలంగాణ-హయత్‌నగర్
విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవంలో భాగంగా ఉన్నత విద్యలో రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రంథ పాలకులుగా డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్ గురువారం తెలంగాణ శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం, అలుగు బెల్లి నర్సిరెడ్డి, ఏవీఎన్ రెడ్డి, ఎమ్మెల్సీల చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనందం దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఈ అవార్డు లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. విద్యార్థులకు మరిన్ని సేవలందిస్తానని చెప్పారు. అనంతరం దుర్గాప్రసాద్‌కు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జోష్ణ ప్రభ, అధ్యాపక, కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.



ఘనంగా బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం



నవతెలంగాణ-బడంగ్‌పేట్
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు చుక్క శివ కుమార్, యాతం పవన్ కుమార్ యాదవ్ లు బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా గణపతి హెూమం, పుణ్యా వచనం, పాల పుష్ప పంచామృతాలతో అభిషేకం చేశారు. దీంతో 41 రోజు మండల దీక్ష పూజ పూర్తయినట్లుగా అర్చకులు తెలిపారు. బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గ్రామ ఉన్నతిని కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు వెంకటేష్, గ్రామ పెద్దలు అర్చకులు, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మదర్ డెయిరీలోని డైరెక్టర్ల స్థానాలకు ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

నవతెలంగాణ - హయత్‌నగర్
మదర్ డెయిరీలోని 6పాలక వర్గ సభ్యుల(డైరెక్టర్ లు) స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ ముగిసిందని ఎన్నికల అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ-రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సమితి లిమిటెడ్‌లో (డైరెక్టర్ల) 6పాలక వర్గ సభ్యులకు గాను మొత్తం రెండు ఉమ్మడి జిల్లాల నుండి 21మంది నామినేషన్లు దాఖలు చేశారని, వాటిని పరిశీలించినట్టు పేర్కొన్నారు. నామినేషన్ ఉపసంహరణ గడువు నేడు (శుక్రవారం) ఉదయం10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఉంటుందన్నారు. గడువులోగా ఉపసంహరణ పత్రం ఎన్నికల అధికారికి సమర్పించాలని సూచించారు.

సుబ్బారావుకు నివాళులర్పించిన కార్పొరేటర్

నవతెలంగాణ - వనస్థలిపురం
బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఎస్ కాలనీకి చెందిన భీష్మ పితామహుడిగా పిలవబడే సుబ్బారావు నిన్న సాయంత్రం స్వర్గస్తులైనారు. ఈ మేరకు గురువారం ఉదయం వారి భౌతికకాయానికి బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి యొక్క పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తా

కార్పొరేటర్ సుజాత నాయక్



నవతెలంగాణ-హస్తినాపురం
హస్తినాపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ ప్రతినిధులతో కలిసి గురువారం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీ ప్రతినిధులు కార్పొరేటర్‌ను కోరారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తామని భరోసా ఇచ్చారు. కాలనీలోని సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. డివిజన్‌లోని ఏ కాలనీలో సమస్యలున్నా తనను సంప్రదించాలని సూచించారు. ఈ పర్యటనలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ సమాఖ్య రాష్ట్ర నాయకులు దుర్గయ్య గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మమత మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టాంజానియా భూ విజ్ఞాన శాస్త్రజ్ఞుల కోసం
జీఎస్ఐలో ప్రత్యేక శిక్షణ తరగతులు





నవతెలంగాణ- నాగోల్
టాంజానియా భూ విజ్ఞాన శాస్త్రజ్ఞుల కోసం నాగోలు డివిజన్‌లోని బండ్లగూడలో ఉన్న జీఎస్ఐలో భూ వైజ్ఞానిక సర్వే శిక్షణ సంస్థ కార్యాలయంలో గురువారం ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని జీఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మరియు హెడ్ మాథ్యూ జోసెఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అండ్ హెడ్ డాక్టర్ మాథ్యూ జి.యస్.ఐ.టి.ఐ. మాట్లాడుతూ టాంజానియా భూవిజ్ఞాన శాస్త్రజ్ఞుల కోసం మినరల్ రిసోర్స్ ప్రాస్పెక్టింగ్ కోసం ఇమేజ్ ప్రాసెసిం భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎం ఈ ఏ) చే స్పాన్సర్ చేయబడిన ఇండియన్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ (ఐటిఈసి) కార్యక్రమం క్రింద ఈ ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐటిఈసి కార్యక్రమం భారత ప్రభుత్వ విజన్ అని పేర్కొన్నారు. టాంజానియా వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు వివిధ రంగాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడం, సాంకేతిక రంగంలో సహకారం మరియు పరస్పర మద్దతును పెంపొందించడం ద్వారా సామాజిక మరియు ఆర్థిక స్థితిని సాధించేలా చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం మూడు వారాల పాటు జరుగుతుందని ప్రజా సంబంధాల అధికారి డాక్టర్. మల్లేష్ గంజి తెలిపారు.